TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

బుధవారం మార్చి 11, 2026 | సంపుటి :01 | సంచిక :52 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

### శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం

తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు.



# 13న రైతుల ఖాతాల్లోకి

# పీఎం కిసాన్ నిధులు





దిల్లీ: రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ (గ్రావీ ఖఊయిఅ) నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేలు చొప్పున జమ కానున్నాయి. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6వేలు రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. ఈ దఫా మొత్తం రూ.19 వేల కోట్ల

# మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

## హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు

**వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష**

రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరించుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము.

పేజి 2లో ▶



## ఎల్‌పీజీ కొరతలేదు..

### ఉత్పత్తి 10 శాతం పెరిగింది: కేంద్ర ప్రభుత్వవర్గాలు



దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని మంగళవారం కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది.

పేజి 2లో ▶

## చమురు ఆందోళన వేళ..

## మోదీ కీలక భేటీ



ఇరాన్ యుద్ధం భారత్‌లో ఇంధన ఆందోళనలు రేకెత్తిస్తోంది . దేశ ప్రజలకు చమురు, గ్యాస్ లభ్యతలో అంతరాయం కలగకుండా చూసేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో ఉన్నతస్థాయి చర్చలు జరిపారు. పేజి 2లో ▶

# టిటిడికి పది

# లక్షల విరాళం

తిరుపతి,మార్చి10(ఆర్ఎన్ఎ): టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ బాలాజీ వర ప్రసాదిని స్కీంకు రూ.10 లక్షల విరాళం అందింది. హైదరాబాద్ కు చెందిన కియోరా ఇఫ్రా కన్‌స్టక్షన్ కంపెనీ ఎండీ డా. కోడెల శివరామకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ విరాళాన్ని అందించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో టిటిడి ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్రకు దాత విరాళం డీడీని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డా. కోడెల శివరామకృష్ణను టిటిడి ఈవో అభినందించారు.



# యువ క్రికెటర్లకు ప్రేరణ

- పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు
- ఉమ్మడి జిల్లా, నగరం, మండల, పంచాయితీల్లోనే నిర్వహణ
- మార్పులను ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్



2లో..

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
- యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు
- వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు
- మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష



వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ఖమ్మంలో కవిత అరెస్టు..

## హైదరాబాద్‌కు తరలింపు



2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు



2లో..

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం మార్చి 11, 2026

# సంపాదకీయం

## యుద్ధం ఇస్తున్న అతిచక్కని అవకాశం!

చరిత్రను గుర్తుంచుకోవటం కష్టం. మరిచిపోవటం సులభం. మంచిపనులు చేసినవాళ్లే దాన్ని గుర్తుచేస్తూ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా ఉంటారు. తప్పని కచ్చితంగా తెలిసి దారుణాలకూ దురాగతాలకూ దౌర్జన్యాలకూ పాల్పడినవారు చరిత్రను తేలికగా మర్చిపోతారు. ప్రజలు దాన్ని మర్చిపోయేలానూ చేస్తారు. వ్యక్తులకైనా దేశాలకైనా ఇదే వర్తిస్తుంది. ఇరాన్‌పై బాంబులు కురిపిస్తూ, రోజుకో విధంగా యుద్ధ కారణాలను వినిపిస్తోన్న అమెరికాకు అసలు ఉన్న చరిత్రే తక్కువ. అందులోనూ మరుపు చాలా ఎక్కువ. ఎలాంటి యుద్ధ ప్రకటన లేకుండా, ఐక్యరాజ్యసమితిలో సమస్యను చర్చించకుండా, వేలాది ప్రాణాల ఉసురుపోసుకుంటూ, ఉన్మత్తతతో ఊగిపోతూన్న అమెరికా అధ్యక్షుడు.. తన చర్యల వల్ల చరిత్రలో ఒక గొప్ప అవకాశం వచ్చిందనీ దాన్ని ఇరాన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. అసలు ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం రావటానికీ, ఆ తర్వాత అది తన పదఘట్టనల కింద ప్రజాస్వామ్యాన్ని నలిపివేయడంలోనూ అమెరికా పాత్రే కీలకం. ఆ చేదు చరిత్ర ట్రంప్‌లాంటి అమెరికా పాలకులకు ఇప్పుడు గుర్తుకు రావటంలేదు. గుర్తుచేసిన వాళ్లను జాతివ్యతిరేకులుగా ముద్రలు వేస్తున్నారు.పశ్చిమాసియా దేశాలను వాటి మానాన వాటిని వదలివేస్తే అవన్నీ నిజమైన ప్రజాస్వామ్యం దిశగా కొన్ని అడుగులైనా తప్పనిసరిగా వేసేవి. కానీ చమురు సంపదలపై గుత్తాధిపత్యాన్ని నెలకొల్పుకొనే లక్ష్యంతో ప్రజాబలంతో అక్కడ ప్రభుత్వాలు ఏర్పడకుండా ముందుగా బ్రిటన్, ఆ తర్వాత అమెరికా శక్తివంచన లేకుండా పనిచేశాయి. అందుకే అమెరికా ప్రాపకంలోని పశ్చిమాసియాలో ప్రజాస్వామిక ప్రభుత్వాలూ లేవు. బహుళపార్టీలు కలిగిన రాజకీయ వ్యవస్థలూ లేవు. లౌకికవాదం ఉన్నచోట భిన్నాభిప్రాయాలకు తావు ఉంటుంది. అవి ఉన్నచోట ప్రజాస్వామ్య రాజకీయాలు ఉంటాయి. పశ్చిమాసియాలో అలాంటివి బలపడకుండా ఉండటానికి మతశక్తులకూ రాజరికాలకూ అమెరికా వెన్నుదన్నుగా నిలిచింది. ప్రజాస్వామ్యశక్తులు ఏదోవిధంగా బలపడిన చోట వాటిని నిర్వీర్యంచేసే దాకా నిద్రపోలేదు. బహుళపక్ష రాజకీయాలు ఉంటే ఆర్థిక విధానాల మంచిచెడులపై విశ్లేషణలు వస్తాయి. విదేశీ కంపెనీలు తరలించే సొమ్ముల లెక్కలు తేలుతాయి. ఈ బెడద లేకుండా ఉండాలంటే అక్కడి దేశాలను నయానో భయానో ప్రజాస్వామ్యానికి దూరంగా ఉంచాలి. 20వ శతాబ్దంలోనూ రాజరికాలనూ, నియంతృత్వాలనూ చలాయించాలని చూసే స్థానిక పాలకులకూ ఆ ధోరణి నచ్చింది. చమురు సంపదపై ఆధిపత్యం కోసం ఇరాన్‌లో ప్రజాస్వామ్యాన్ని బలిపెట్టటానికి అమెరికా ఏమాత్రం వెనుకాడలేదు. రాజరికపు అధికారాలకు కత్తెర వేయాలనే డిమాండుతో ఇరాన్ ప్రజలు 1906లోనే ఉద్యమించారు. టెహరాన్ వీధులను ఆందోళనలతో హోరెత్తించారు. ప్రజల ఒత్తిడితో ఆనాటి రాజు షా మొజాఫర్ అద్--దిన్‌కు నేషనల్ అసెంబ్లీని (పార్లమెంట్) ఏర్పాటుచేయక తప్పలేదు. కొత్త రాజ్యాంగమూ రూపొందింది. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందూ ఆ తర్వాతా ఏర్పడిన అల్లకల్లోల పరిస్థితుల్లో 1921లో రెజాఖాన్ పహ్లవీ అధికారాన్ని చేపట్టి రాజుగా (షా) ప్రకటించుకున్నాడు. అప్పటికి 20 ఏళ్ల ముందే బ్రిటన్‌కు చెందిన వ్యాపారవేత్తకు ఇరాన్‌లో చమురు అన్వేషణపై గుత్తాధిపత్యాన్ని కట్టబెట్టారు. భారీగా ఉన్న చమురు నిల్వలను వెలికితీసి అమ్మటానికి ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ ఏర్పడింది. పేరులో ఇరానీ ఉన్నా లాభాల్లో ఇరాన్ ప్రభుత్వానికి దక్కేది చాలా తక్కువ. అందుకే చమురు సంపదపై గుత్తాధిపత్యంతో విపరీత లాభాలను ఆర్జిస్తున్న ఆంగ్లో--ఇరానీ కంపెనీని జాతీయం చేయాలని ప్రజలందరూ కోరుకున్నారు. ఆ ప్రజాకాంక్షకు ప్రతీకగా నిలిచిన వారిలో నేషనల్ ఫ్రంట్‌కు నాయకుడైన ముహమ్మద్ మొసాద్దేగ్ ప్రముఖుడు. ప్రపంచబ్యాంకు అంటేనే అమెరికాకు అనుకూలం. అట్లాంటి ఆ బ్యాంకు ఇచ్చిన లెక్కలే చమురు దోపిడీని బట్టబయలు చేశాయి. 1914--1951 మధ్య 3.64 బిలియన్ డాలర్ల లాభాన్ని ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ పొందింది. ఇరాన్ ప్రభుత్వానికి వచ్చింది 50 మిలియన్ డాలర్లు మాత్రమే. వనరులున్న దేశానికి కంటే మూడురెట్లు (1.5 బిలియన్ డాలర్లు) బ్రిటన్‌కు పన్నుల రూపంలో దక్కింది. చమురుపై గుత్తాధిపత్యాన్ని తొలగించటం ఆనాటి రాజకీయాలకు కేంద్ర బిందువైంది. మొసాద్దేగ్‌ను ప్రధానిని చేయాలని పార్లమెంట్ రెజాషాపై ఒత్తిడి తెచ్చింది. గత్యంతరంలేక దానికి ఆమోదం తెలిపారు. చమురును జాతీయం చేయాలని పార్లమెంట్ ఏకగ్రీవంగా తీర్మానించింది. దీంతో బ్రిటన్, అమెరికాలు ఉలిక్కిపడ్డాయి. ఇరాన్ చమురు బయటకు వెళ్లకుండా బ్రిటన్ ఆంక్షలు విధించింది. జాతీయం చేసినందుకు నష్టపరిహారం ఇస్తామన్నా ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ అంగీకరించలేదు. చమురుకు తోడు ఇతర ఆర్థిక ఆంక్షలనూ బ్రిటన్ విధించింది. ఆంక్షలు ఇరాన్‌ను కుంగదీయటం మొదలుపెట్టాయి. వేలాదిమంది ఉద్యోగాలను కోల్పోయారు. విసిగిపోయిన మొసాద్దేగ్ ఒక దశలో రాజీనామా చేసినా ప్రజలు ఆందోళనలు చేసి మళ్లీ అధికారాన్ని కట్టబెట్టారు. చమురు రంగం జాతీయం చేయటానికే మొసాద్దేగ్ పరిమితం కాలేదు. చాలా సంస్కరణలనూ తీసుకువచ్చారు. వెట్టిచాకిరీని నిర్మూలించారు. భూస్వాములపై 20 శాతం పన్నులువేశారు. నిరుద్యోగ భృతిని ఏర్పాటుచేశారు. గ్రామాల్లో సౌకర్యాలను మెరుగుపరచారు. రాజకీయ స్వేచ్ఛను కల్పించారు. మహిళా హక్కులకు రక్షణ ఇచ్చారు.ప్రజాస్వామ్యం ఇరాన్‌లో అట్లా బలపడుతున్న తరుణంలో ఆపరేషన్ అజాక్స్ పేరుతో మొసాద్దేగ్ ప్రభుత్వాన్ని కూల్చటానికి అమెరికా, బ్రిటన్‌లు పావులు కదిపాయి. పార్లమెంటు అధికారాల్ని కుదించి షాకు అడ్డులేకుండా చేయటానికి అలజడులు లేవదీశాయి. ప్రజాప్రతినిధులకు లంచాలు ఇచ్చారు. అమెరికా, ఇరాన్ ప్రసార సాధనాల్లో మొసాద్దేగ్‌కు వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కమ్యూనిస్టు పార్టీతో మొసాద్దేగ్‌కు సంబంధాలు ఉన్నాయంటూ ఆరోపణలను ఎక్కుపెట్టారు. మతపెద్దలకు సీఐఏ ఏజెంట్లు మారుపేర్లతో ఫోన్లుచేసి భయపెట్టారు. బాంబులు పెట్టి ఒక మతపెద్ద నివాసాన్ని పేల్చివేశారు. డబ్బులిచ్చి వీధి రౌడీలతో విధ్వంసం సృష్టించారు. వందల్లో ప్రజలు చనిపోయారు. దేశంలో చెలరేగిన అల్లకల్లోలం అంతా మొసాద్దేగ్ వల్లేనని నమ్మించేలా భయానక వాతావరణాన్ని సృష్టించారు. చివరిగా మిలటరీలో తమ అనుకూలశక్తుల్ని ఊసిగొల్పి ప్రధానమంత్రిని జైల్లో పెట్టించారు. ఇరాన్‌లో అట్లా ప్రజాస్వామ్యం గొంతునులిమేశారు. అప్పట్లో ఇరాన్‌లో సీఐఏ ఏజంటుగా పనిచేసిన డాన్ విల్బర్ అవన్నీ కళ్లకుకట్టినట్లుగా తన నివేదికల్లో రాశారు. ఆపరేషన్ అజాక్స్ తర్వాత 1979 వరకూ అమెరికా అండతో షా పూర్తి నియంతృత్వాన్ని ఏర్పరచారు. చమురుపై కొత్త ఒప్పందం కుదిరింది. అంగ్లో--ఇరానీ కంపెనీ పేరు బ్రిటిష్ పెట్రోలియంగా మారింది. 40 శాతం షేర్లు బ్రిటిష్ కంపెనీకి దక్కితే మరో 40 శాతం షేర్లను అయిదు అమెరికన్ కంపెనీలు పంచుకున్నాయి. మిగతా 20 శాతం షేర్లు ఫ్రెంచ్, డచ్ కంపెనీలకు వెళ్లాయి. 25 ఏళ్ల షా పాలనలో వైట్ రెవల్యూషన్ పేరుతో చేపట్టిన చర్యలు అసమానతలను విపరీతంగా పెంచాయి. విపక్ష నాయకులను జైళ్లలో కుక్కారు. అమెరికా నుంచి ఆయుధాలను లెక్కలేనట్లుగా కొన్నారు. 1972--76 మధ్య 10 బిలియన్లను ఆయుధాలకోసం ఖర్చుపెట్టారు. వ్యవసాయంలో యాంత్రీకరణతో రైతులకు ఉపాధి పోవటంతో నగరాలకు వలస వచ్చారు. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల సరుకుల దిగుబడులతో స్థానిక ఉత్పత్తులూ వ్యాపారాలూ దెబ్బతిన్నాయి. మతసంస్థల భూములను స్వాధీనం చేసుకోవాలని చూడటంతో అలజడి మొదలైంది. ఇవన్నీ కలిసి ఇస్లామిక్ విప్లవానికి దారితీశాయి. నిజానికి ఇస్లామిక్ విప్లవం గొడుగుకింద ప్రజాస్వామ్య, లౌకికశక్తులన్నీ ఏకమై ఉద్యమాన్ని నడిపాయి. అయతొల్లా ఖొమేనీ చేతిలోకి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొద్దికాలం ప్రజాస్వామ్య పార్టీల ప్రతినిధులకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం ఉండేది. ఆ తర్వాత మొదలైన ఇరాక్--ఇరాన్ యుద్ధంతో అంతా మారిపోయింది. అమెరికా అండతో ఎనిమిదేళ్లు సాగిన ఆ యుద్ధంనాటి పరిస్థితులను ఉపయోగించుకుని లౌకిక ప్రజాస్వామ్య పార్టీలనూ, నేతలనూ.. కార్యకర్తలనూ బలహీనపర్చటమూ, హతమార్చటమూ విపరీతంగా జరిగింది. దీంతో అయతొల్లా ఖొమేనీ ఆధిపత్యానికి అడ్డులేకుండా పోయింది.

## ఎపిలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు

**విస్తారమైన సముద్రతీరం, సహజ వనరులు ఉన్నాయి**

**పెట్టుబడులు పెట్టడానికి రండి**

**ముంబైలో జరిగిన ఎక్స్‌పోలో మంత్రి కందుల దుర్గేశ్ పిలుపు**




ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, 2024-29 నూతన పర్యాటక పాలసీ ద్వారా ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కులు, వాటర్ ఫ్రంట్ అట్రాక్షన్స్, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

ముంబైలో 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్(ఐఏఏపీఐ) ఎక్స్ పోలో పర్యటకశాక మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపీలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు, వాటర్ పార్కులు, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. ఏపీలో వినోద రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనువైన వాతావరణం ఉందన్నారు. విమానాశ్రయాల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాలు, పెరుగుతున్న పట్టణీకరణ వంటివి రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా మార్చాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దార్శనికతతో 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ను రూపొందించామని మంత్రి దుర్గేశ్ చెప్పారు. హోటళ్లు, థీమ్ పార్కులు, రిసార్టుల కోసం భూమి కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ.. దేశంలోనే మొదటిసారిగా ఈ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన ప్రకటించారు. రూ.50 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే వారికి ఎస్ఐపీబీ ద్వారా భూమి కేటాయింపులు జరుగుతాయని మంత్రి దుర్గేశ్ తెలిపారు. గత ఏడాది 102 ఒప్పందాల ద్వారా రూ.18,448 కోట్ల పర్యాటక పెట్టుబడులను ఆకర్షించామని వెల్లడించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో భారీ మెగా

## ఖమ్మంలో కవిత అరెస్టు.. హైదరాబాద్‌కు తరలింపు

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం: ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల భూదాన్ భూమిలో ఏళ్లుగా జీవిస్తున్న పేదలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బాధితులకు న్యాయం చేయాలంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐకాస రాష్ట్ర ఛైర్మన్ విశారదన్ మహారాజ్‌తో కలిసి ఆమె సోమవారం రాత్రి నుంచి నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో పోలీసులు వారి దీక్షను అడ్డుకుని అరెస్టు చేశారు. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ తరలిస్తున్నారు. అరెస్ట్ చేసినా తన దీక్ష కొనసాగిస్తానని కవిత స్పష్టం చేశారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతానన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

### ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు, మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు లభించింది. ఈ మేరకు సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దర్యాప్తునకు సహకరించాల్సిందేనని ప్రభాకర్‌రావును జస్టిస్ నాగరత్నతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. సాక్ష్యాలు, ఆధారాలు ట్యాంపర్ చేసినా, సాక్షులను ప్రభావితం చేసినా ముందస్తు బెయిల్ రద్దవుతుందని స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా ఎక్కడికీ వెళ్లకూడదని పేర్కొంది.

## మూడేళ్లలో పంచాయితీలకు శాశ్వత భవనాలు

మొదటి పేజీ తరువాయి

ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా. పెండింగ్ పడకుండా, వెనక్కి పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా గ్రామాలకు కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, ఈనేపథ్యంలో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను సాధించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించు కోవాలన్నారు. 99 రోజుల ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఈ భవ నాలను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆదివాసి, ఏజన్సి, గిరిజన ప్రాంతాల్లో అనేక వాగులు ఉన్నప్పటికీ వేసవికాలంలో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

## ఎల్‌పీజీ కొరతలేదు..

### ఉత్పత్తి 10 శాతం పెరిగింది:

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి."ఎల్‌పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ (×త్మీఅ-×ంత్మీవశ్రీ) ఘర్షణకు ముందువలే భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు" అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబయి (వీబఎమ్మిఅ)లో 20శాతం హోటళ్లు, రెస్టారంట్లు మూతపడ్డాయని హెటల్ హోటల్ అండ్ రెస్టారంట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రెండు రోజుల్లో నగరంలోని సగం హోటళ్లు మూతపడతాయని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఒక్కో వాణిజ్య సిలిండర్‌ను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. బ్లాక్ విక్రయాలను అరికట్టేందుకు సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతమున్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. అలాగే చమురు సంస్థలపై నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది

## చమురు ఆందోళన వేళ.. మోదీ కీలక భేటీ

మొదటి పేజీ తరువాయి

ఎల్‌పీజీ నిల్వలు, సరఫరాపై సమీక్ష జరిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో ప్రపంచ చమురు సరఫరాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

## యువ క్రికెటర్లకు ప్రేరణ

మొదటి పేజీ తరువాయి

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్‌కే కాలనీల్లోకరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బ్జడెట్ ప్రతపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం మార్చి 11, 2026

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు



**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 10:**
నేరేడ్ మెట్ డివిజన్ లోని బాలాజీ నగర్ లో గల శ్రీ హరి హర క్షేత్రం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాబోయే బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక సభ జరిగింది. ఈ ఉత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కటికేల సుధాకర్, ట్రస్టీ లు సంగీత, దమయంతి మొదలగు వారు నిర్ణయించారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రత్యేకంగా పూజలు చేస్తామని, ప్రవచనాలు కూడా ఉంటాయని కమిటీ తెలిపింది. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తిని ఈ సందర్భంగా కమిటీ వారు సత్కరించారు. గిరిజ, కళ్యాణి, జలంధర రాజు , ఉష కిరణ్, విజయ లక్ష్మి, మధు సూదన్ రావు మొదలగు వారు పాల్గొన్నారు. వచ్చే శ్రీ రామ నవమి పండుగ కూడా ఈ గుళ్ళో శోభాయమానంగా నిర్వహిస్తామని గుడి వ్యవస్థాపక అధ్యక్షుడు కటికేల సుధాకర్ తెలిపారు.

# లక్ష్మీపల్లి లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:10,**
దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా వ్యవరించి అందరిని అలరించారు. ఈ సందర్బంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కలెక్టర్ గా శ్వేతా మహంతి, డిఈఓ గా సాయి వరుణ్ తేజ్, ఎంఈఓ తనుజశ్రీ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం గా బల్సు చందన లు పాఠశాల ను సందర్శించి తనిఖీ చేయడం అందరిని ఆకట్టుకుంది. హెచ్ యం గా యం. నవ్య శ్రీ ఉపాధ్యాయులు గా తారక రాము, బాలకృష్ణ, అఖిల, అమూల్య, సౌమ్య,అర్చన, ఆశమ్మ, వైష్ణవి, కావ్య శ్రీ, ఇందు, లక్ష్మీ, సుప్రియ, జగదీశ్, గోపాల కృష్ణ లు ఉపాధ్యాయులుగా వ్యవరించారు.ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో
పాఠశాల హెచ్ఎం కల్పన, ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, విద్యా వాలింటర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం...

**– గొల్ల కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరిగిన వేడుకలలో పాల్గొన్న వడ్డేపల్లి...**





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గొల్ల కురుమ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొన్నీ స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ పరిసరాల్లో నిర్వహించిన జాతర ఉత్సవాలను పరిశీలించి భక్తులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు.
ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలతో వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం నాయకులు నగేష్ యాదవ్, నర్సింగ్ రావు, నర్సింగ్ యాదవ్, గోపాలకృష్ణ కురమ, మల్లేష్ యాదవ్, చైతన్య యాదవ్ మనమ్మ,మల్లమ్మ, లలిత తదితరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన గవర్నర్ ప్రతాప్ శుక్ల కి తెలంగాణ ప్రభుత్వం ఘన స్వాగతం

**– మంత్రులను పరిచయం చేసిన సీఎం రేవంత్ రెడ్డి**



**భారతీయ వెలుగు హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా నియమితులైన శివ ప్రతాప్ శుక్లా శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతోపాటు ఉన్నతాధికారులను సీఎం ఆయనకు పరిచయం చేశారు.

# ఎన్నికల్లో గోసేవకులకు ప్రాతినిధ్యం కల్పించాలి

**– తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్**



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 10:**
గోసంరక్షణ, గోసేవలో నిమగ్నమైన కార్యకర్తలకు చట్టసభల ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ మాజీ సభ్యుడు మహేశ్ అగర్వాల్ కోరారు. ఆయన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా మహేశ్ అగర్వాల్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది గోసేవకులు నిస్వార్థ భావంతో గోసంరక్షణ, గోశాలల నిర్వహణతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. అంకితభావంతో పనిచేస్తున్న ఇలాంటి కార్యకర్తలకు రాజకీయాల్లోనూ తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. అప్పుడే వారు విధానపరమైన స్థాయిలో గోసంరక్షణకు సంబంధించిన సమస్యలను మరింత సమర్థవంతంగా లేవనెత్తగలరని ఆయన అభిప్రాయపడ్డారు.
రాబోయే ఎన్నికల్లో గోసేవకులకు కూడా పార్టీ టిక్కెట్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని, తద్వారా సమాజ సేవలో ఉన్నవారు ప్రజాప్రతినిధులుగా మారేందుకు అవకాశం లభిస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. గోసంరక్షణ అనేది కేవలం మత విశ్వాసాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదని, భారతదేశ వ్యవసాయం, పర్యావరణం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలతో దానికి లోతైన సంబంధం ఉందని అగర్వాల్ స్పష్టం చేశారు.
ఈ భేటీలో తెలంగాణలో గోశాలల ద్వారా జరుగుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి నితిన్ నబీన్‌కు ఆయన వివరించారు. గోసేవకు అంకితమైన కార్యకర్తలకు భవిష్యత్తులో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విషయంపై పార్టీ సానుకూలంగా స్పందిస్తుందని మహేశ్ అగర్వాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, సంస్థాగత విషయాలతో పాటు గోసంరక్షణను బలోపేతం చేయడం, గోశాలల అభివృద్ధి తదితర కీలక అంశాలపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయి.

# చిన్న పత్రికలను చిదిమేయకండి

**– ప్రభుత్వ ప్రకటనల బిల్లులు వెంటనే చెల్లించాలి**
**– ఐఅండ్ పీఆర్ కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య విజ్ఞప్తి**



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి10:**
రాష్ట్రంలోని చిన్న,మధ్యతరహా పత్రికలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఈ ధోరణి సరైంది కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లుగా చిన్న, మధ్య తరహా పత్రికలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. చిన్న మధ్య తరహా పత్రికలకు, పీరియాడికల్స్ కు రాష్ట్ర ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ఇచ్చిన ప్రకటనలకు సంబంధించిన బిల్లుల బకాయిలను ఇంతవరకు
చెల్లించకుండా జాప్యం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు అడ్వర్టైజ్మెంట్లు సక్రమంగా ఇవ్వకుండా, మరోవైపు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్లకు బిల్లులు ఇవ్వకుండా జర్నలిస్టులను, పత్రికల నిర్వహకులను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ అణిచివేత ధోరణి వల్ల పత్రికల ప్రచురణకర్తలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికల ప్రకటనల కోసం బడ్జెట్ ఉన్నప్పటికీ పిరియాడికల్స్,చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వం అరకొర నిధులు కేటాయిస్తుందని, అయినప్పటికీ రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కేవలం కొన్ని పెద్ద పత్రికలకు, యాడ్ ఏజెన్సీలకు మాత్రమే పెద్ద పీట వేసి సకాలంలో వాటికి బిల్లులు చెల్లిస్తూ, చిన్న మధ్య తరహా పత్రికలకు పెండింగ్ పెడుతున్నారని ఆరోపించారు. పైగా గత కొన్ని నెలలుగా పిరియాడికల్స్ కు ప్రభుత్వం ఇచ్చే ప్రకటలు పూర్తిగా నిలిపివేశారని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ నుండి రావాల్సిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా
రెగ్యులారిటీ ఉన్న చిన్న,మధ్య తరహా దిన పత్రికలు, పీరియాడికల్స్ ను ఎంపానల్మెంట్ చేయాలని, చిన్న పత్రికలకు పెద్ద పత్రికలతో సమానంగా ప్రభుత్వ ప్రకటనలు రెగ్యులర్ గా విడుదల చేయాలని,అడ్వర్టైజ్మెంట్స్ కు ఇవ్వాల్సిన బిల్లులను సకాలంలో విడుదల చేయాలని కోరారు. కాగా చిన్న, మధ్య తరహా పత్రికల పెండింగ్ బిల్స్ విషయమై మామిడి సోమయ్య మంగళవారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకతో ఫోన్లో మాట్లాడారు. బిల్స్ రాక చాలా మంది పత్రికల నిర్వహకులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బిల్స్ చెల్లించాలని ఆయన కమీషనర్ ను కోరారు. పెండింగ్ బిల్స్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారని మామిడి సోమయ్య తెలిపారు.

# అందరి భాగస్వామ్యం ఉంటేే ప్రగతి సాధ్యం

**– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:10,**
ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో అందరినీ భాగస్వాములు చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు సూచించారు. ఈ నెల 12వ తేదీన నూతనంతా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12న నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై సీ.ఎస్ రామకృష్ణారావు మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె.శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే-పదే ఊటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగానైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, సామాజిక రుగ్మతల నివారణ, విద్యా, వైద్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామ పంచాయతీలు,110 మున్సిపల్ సంస్థలున్నాయని, వీటన్నింటిలో 15000 మంది ప్రజాప్రతినిధులు ఉన్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపేలా ఫోటో ప్రదర్శనను వేదిక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణా రావు అభినందించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. ఈసందర్భంగా, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులకు గురువారం రోజున శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని సీఎస్ దృష్టికి తెచ్చారు. వికారాబాద్ పరిధిలోని 4 మున్సిపాలిటీల చైర్మన్లు, కౌన్సిలర్లకు జిల్లా కేంద్రంలో, గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు మాస్టర్ ట్రైనర్లచే నిర్దేశిత అంశాలపై శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. వారికి మెటీరియల్, గుర్తింపు కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటామని అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్ పిసిఇఓ సుధీర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఏసీ బోగీ వాష్ రూంలో జడ్జి భార్య శవం..

- » ఒకే బోగీలో భార్యాభర్తలు
- » తలుపులు పగులకొట్టి తీసిన రైల్వే పోలీసులు..
- » నిమ్బెహర అనే స్టేషన్ లో దిగాల్సింది.
- » సీసీ కెమెరాలు పరిశీలించి ఆమె రైలు దిగలేదు
- » రైలు ప్రయాణంలో ఇలా విషాదంగా ముగిసింది..



**భారతీయ వెలుగు ప్రతినిధి రాజస్థాన్**
తెలియకుండా రైలు దిగేసిన జడ్జి. 150 కిలోమీటర్ల దూరంలో తలుపులు పగులకొట్టి తీసిన రైల్వే పోలీసులు.. రాజస్థాన్ కు చెందిన అడిషనల్ జడ్జి రాజ్ కుమార్ చౌహాన్ తన భార్య ఉషతో కలిసి కాచిగూడ, బగత్ కీ కోటి ట్రైన్ లో ప్రయాణం చేస్తున్నారు. ఇద్దరికీ విడివిడిగా బెర్త్ లు వచ్చాయి. నిమ్బెహర అనే స్టేషన్ లో దిగాల్సింది. ట్రైన్ ఆగేముందు ఆమె వాష్ రూమ్ కి వెళుతున్నానని చెప్పి వెళ్ళింది. జడ్జి లగేజీతో దిగేసాడు. భార్య తన కంటే ముందే దిగిందని చూసాడు. ట్రైన్ కదిలి పోయింది. స్టేషన్లో కాసేపు చూసిన తరువాత పోలీసులు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాలు పరిశీలించి ఆమె రైలు దిగలేదని నిర్ధారించుకున్నారు. దీంతో అవతల స్టేషన్ లకు సమాచారం ఇచ్చారు. 150 కిలోమీటర్ల దూరంలోని జవోర స్టేషన్లో ట్రైన్ ఆపి వాష్ రూం తలుపు పగులకొట్టి చూస్తే ఆమె అచేతనంగా ఉంది. హాస్పిటల్ కి తరలిస్తే, గుండె పోటు అని తేల్చారు.. విధి ఎంత క్రూరమైందో చూడండి.. ఒకే బోగీలో భార్యాభర్తలు ప్రయాణం చేస్తుంటే భార్య చనిపోయిన సంగతి తెలియక భర్త దిగేసాడు.. అప్పటికే ఆమె చనిపోయి ఉంది.. జీవిత ప్రయాణం, రైలు ప్రయాణంలో ఇలా విషాదంగా ముగిసింది..

# మూసాపేట డివిజన్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...

**– బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం...**




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట డివిజన్లో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాభియ గౌసుద్దీన్, డాక్టర్ స్వప్న, అనిత శ్రీపాద్, ఉమావతి గౌడ్, భవాని, సావిత్రి, శారద, హరిత, స్వాతి, అనిత, శోభ, రమా, సుజాత శ్యామల, విష్ణు ముదిరాజ్ రవిసింగ్, కృష్ణా, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఆట పాటలతో కార్యక్రమం సంబరంగా కొనసాగింది.

# అన్నిరంగాల్లో మహిళలు రాణించారు





**– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:10,**
సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు. మంగళవారము మహిళా శిశుసంక్షేమ దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశము హాలు నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం మహిళా దినోత్సవం. "లాభం కోసం ఇవ్వండి" అనే థీమ్ తో ముందుకు వెళ్ళాలని ఉద్ఘాటించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు విద్య, ఉపాధి, ఆరోగ్యం స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. సమాజంలో మహిళలకు గౌరవం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. మహిళల అభివృద్ధి ద్వారా సమాజం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. మహిళలు విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారని, లింగ వివక్షత పూర్తి స్థాయిలో రూపుమాపాలని అన్నారు. లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు పూనుకోవాలన్నారు. మన ఇంటి నుండే మార్పు ప్రారంభం కావాలన్నారు. ఆడపిల్లని, మగ పిల్లగాన్ని వేరు-వేరుగా చూడకుండా ఇద్దరిని సమానంగా చూడాలన్నారు. ఇద్దరికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవశ్యతక ఉందన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలో 13 మంది మహిళ కలెక్టర్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజంలో పూర్తి స్థాయిలో లింగ వివక్షత రూపు మాపాలని, అప్పుడే నవ సమాజానికి నాంది పలుకుతుందన్నారు.యూపీఎస్సీ రిజల్ట్ లో కూడా మహిళలు ఎక్కువ శాతం ఉన్నారని, మహిళలు తలచుకుంటే ఏదైనా అవలీలగా చేయగలరని, అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు వెళుతున్నారని ముఖ్యంగా క్రీడార రంగంలో మహిళల పాత్ర అమోఘ మని, భారత దేశంలోనే మహిళలు ఉన్నత స్తానంలో ఉండి గౌరవం దక్కించు కున్నారని,ఈ సందర్భంగా మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిలో పోషన్ అభియాన్, మహిళా శక్తి ఉన్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, ఇతర ఉద్యోగులు మహిళా నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ఒక కుటుంబంలో మహిళా మంచిగా ఉంటే ఆ కుటుంబం మంచిగా ఉంటుందని, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో పాఠశాల స్థాయిలో మహిళల హక్కుల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అంతకు ముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం,హెల్త్ క్యాంప్ లను కలెక్టర్ సందర్శించారు. కంటి పరీక్షలు, గుండె జబ్బు నిపుణులు, చర్మ వ్యాది నిపుణులతో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును సందర్శించి ఇప్పటివరకు ఎంత మందికి చెక్ చేశారు. మందులు అందుబాటు లో ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ చేసుకున్న వారి పేర్లు రిజిస్టర్ లో నమోదు చేయాలనీ సంబంధిత డాక్టర్ లకు ఆదేశించారు. ఈ సందర్భంగా బ్లడ్ డొనేషన్ చేసిన వారికీ సర్టిఫికేట్లను అందజేశారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు గౌరవం సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారత అంటే స్త్రీలు తమ జీవిత నిర్ణయాలను తామే తీసుకునేలా, సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు పొంది, స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా శక్తి అద్భుతమైనది. కుటుంబానికి వెన్నెముకగా ఉంటూ,సమాజ నిర్మాణంలో, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర మరువలేనిది. చిన్న పిల్లలని సాకే అమ్మ నుండి, కుటుంబానికి అండగా నిలిచే భార్య, సోదరి, కుమార్తె వరకు మహిళ ప్రతి రూపంలోనూ ప్రేమాభిమానాలను పంచుతుందని తెలిపారు. అనంతరం వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళ అధికారులను వివిధ క్రీడలలో పాల్గొని గెలుపొందిన వారికీ ఉద్యోగులను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా వైదాధికారి స్వర్ణ కుమారి, జిల్లా విద్యాధికారి రేణుక దేవి, డిపిఆర్ఓ చెన్నమ్మ, మెప్మా పీడీ రవికుమార్,జిల్లా ఆర్టికల్చర్ ఆఫీసర్ సత్తార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అర్థ సుధాకర్ రెడ్డి, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ కాంతారావు, మెహరునిసా, సీనియర్ అసిస్టెంట్ రాములు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మున్సిపల్ మహిళా కౌన్సిలర్స్ ప్రభుత్వ, ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది, డిసిపియు సిబ్బంది, అంగన్వాడీ ఉద్యోగులు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు ఇతర మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:10,**
ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయానికి వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్,ఔట్ పేషంట్ ఎంతమంది పేషంట్లు వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు చెకప్ కు ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకొని వచ్చిన పేషెంట్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, రోగులకు అందుతున్న సౌకర్యాలను, ఈ సందర్భంగా పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మందుల అందుబాటు వంటి అంశాలను పరిశీలించారు. వైద్య సేవలు మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిబంది హాజరు రిజిస్టర్, ఎన్ సిడి స్క్రినింగ్, హౌట్, ఇన్ ఫేషేంట్ల రిజిస్టర్ లను వార్డు రూమ్, మందుల రూమ్లను పరిశీలించారు.అనంతరం పక్కనే ఉన్న సఖి కేంద్రంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వర్ణ కుమారి, డాక్టర్ సౌమ్య,రజని వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న రాజేంద్రనగర్ లో హిందూ సమ్మేళనం



**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 10:**
రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం మైదానంలో ఏప్రిల్ 4న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పెండ్యాల రామకృష్ణను ఎన్నుకోగా కార్యానిర్వహక అధ్యక్షుడిగా బాలరాజు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి డా. అమరేందర్,కోశాధికారిగా చిన్మయ ను నియమించారు. కమిటీ ఏర్పాటు పై మాజీ సర్పంచ్ పెండ్యాల పాండు హర్షం వ్యక్తం చేశారు. హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచార కమిటీ కార్యదర్శి వేముల రామకృష్ణ కోరారు.

## తెలుగు రాష్ట్రాలలో పెరిగిపోతున్న అక్రమ సంబంధాలు..

**– శారీరక సుఖం కోసం తప్పటడుగులు..**
**– వివాహేతర సంబంధాలతో ఉసురు తీస్తున్నారు..**
**– అనాథలుగా మారుతున్న వారి పిల్లలు..!**
**– అడ్డొస్తే ఖతమే..?**
**– నరకానికి ఓ పూలబాట**
**– పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిందే.. జైలుకు వెళ్లాల్సిందే..**
**– పక్కోడి పెళ్లాన్ని చూస్తే పరేషానే..**
**– భార్యలపై, భర్తలపై, పిల్లలపై పట్టింపే ఉండదు**
**– – భర్తలకన్న వాళ్లదే టార్చర్ ఎక్కువ**
**– చీకట్లో చితకొట్టుడు.. ఎవరికీ చెప్పుకోలేని మనోవేదన**
**– ఇలాంటి కేసులోనే నల్లగొండ కోర్టు సంచలన జడ్జిమెంట్**
**– విహేతర సంబంధాలతో ఎప్పటికైనా మిగిలేది విషాదమే.**
**– జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి.**

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
కుటుంబాలు, పెద్దల సాక్షిగా పెళ్లిచేసుకున్న ఆడమగ వీధిన పడుతున్నారు. అచ్చం ఇలాంటి ఘటనపై ఈ రోజు జడ్జిమెంట్ వచ్చింది.కామంతో కళ్లు మూసుకుపోయిన ఓ 74 ఏండ్ల వృద్ధుడు, 27 ఏండ్ల వయస్సున్న ఓ మహిళ వివాహేతర సంబంధం పెట్టుకున్నారు.వీరు ఏకంతంగా ఉన్న సమయంలో 9 ఏండ్లు ఉన్న ఆ మహిళ కుమారుడు చూశాడని దారుణంగా హతమార్చారు.ఈ కేసులో ఇద్దరు కామాంధులకు జీవితకాల జైలు శిక్షపడింది.కామంతో కళ్లు మూసుకున్నరు.. కన్నూ మిన్నూ ఎరగరు.. వాయివరుసలు లేవు..ఇలాంటి మాటలైతే నేను చెప్పనుగానీ, ఎన్నో సంచలన కేసులు.. పేపర్లలో చదివినవి నేను రాసినవి, ఆధారంగానే ఈ కథనం. ఇందులో మహిళలను, పురుషులను కానీ కించపరడం నా ఉద్దేశం కాదు.

శారీరక సుఖమా..? డబ్బునా..? తమ మత ఆచారాల సాక్షిగా పెళ్లిళ్లు చేసుకున్న భార్యలు, భర్తలు బద్ధ శత్రువులుగా మారిపోతున్నారు. వారి మధ్యలోకి మరో వ్యక్తి వచ్చి చేరుతున్నారు. పచ్చని సంసారాలు.. మాడిపోతున్నాయి. ఎందుకంటే నాలుగు గోడల సాక్షిగా.. తొలిపొద్దు వరకూ మాటల యుద్ధం.. చెప్పుకోలేని గొడవలు.. బూతు పురాణాలు.. సాక్షాత్తు పెళ్లిచేసుకున్న భార్య తల్లితో.. భర్త తమ్ముడితో.. భర్త తండ్రితో.. మేన బావతో.. మేన మరిదితో.. మేన మరదలితో.. పెళ్లికి ముందు స్నేహితురాలితో.. స్నేహితుడితో.. ఎవరితో పరిచయం ఏర్పడినా ఇద్దరు భార్యలు.. ఇద్దరి భర్తల మనోవేదనలతో కూడిన జీవితం.శారీరక సుఖానికిలోనై కొందరు ఇలా దొడ్డిదారులు తొక్కుతుంటే.. డబ్బుకోసం మరికొందరు దిగజారుతున్నారు.



ఎందుకంటే ఏదో కొత్తదానికోసం వెతుకుతున్నారు.. ఏంటిదో అది.. ఇది చదువుతున్న మీ మనసులో.. తప్పకుండా మెదులుతుంది. డబ్బా.. శారీరక సుఖమా..?నేను చెప్పేది అక్షర సత్యమైన మాటలు. వివాహేతర సంబంధం పెట్టుకున్న కొంతమంది మహిళలు పడే టార్చర్ భరించలేనిది. వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళపై తన భర్త చేయిచేసుకుంటే.. కేసులు.. తల్లిదండ్రులకు చెప్పించి పంచాయితీలు పెట్టేవరకూ వెళు తోంది. కానీ, ఆ మహిళ వివాహేతర సంబంధం పెట్టకున్న వ్యక్తితో చెప్పుకోలేని వేధింపులు పడినా ఎవరికీ చెప్పుకోలేదు. భర్తకంటే ఎక్కువ ఆయనగారికే పెళ్లాంగా మారిపోతోంది. ఎవరివైపు చూసినా.. తట్టుకోలేడు.. ఫోన్ వెయిటింగ్ వచ్చినా కష్టమే.. ఎందుకంటే వారి మధ్య అక్రమ ప్రేమ పెన్నా సిమెంట్ కంటే కూడా బలంగా వినిపిస్తుంది. అదే సమయంలో వారి అసలు పేర్లు మారి, ముద్దు పేర్లు వస్తాయి. చిన్నా కన్నా.. మమ్మీ.. బుజ్జీ.. బంగారం.. ఇలా ఏదో సొంతపెళ్లాం మాదిరిగా వారి ప్రవర్తన ఉంటుంది. ఈ సంబంధం ఏడాది నుంచి రెండేళ్లకు మధ్యకు రాగానే.. అతడికి అనుమానం రావడం సహజంగా మారుతుంది. అనుమానం పేరుతో సంబంధిత వ్యక్తులు మహిళలను తీవ్రమైన వేధింపులు... టెర్రరిస్టులు కూడా అలాంటి టార్చర్ చూపించరేమో అని ఓ మహిళ నాతో చెప్పింది. అతడు కొట్టిన దెబ్బలు.. నోటికి చెప్పుకోలేని మాటలు ఎవరికీ చెప్పుకోలేక.. మనోవేదనకు గురై కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్న సందర్భాలున్నాయి. అయితే ఇలాంటి వేధింపులు పోలీస్ స్టేషన్ వరకూ అతితక్కువగా వస్తుంటాయి. అయితే మధ్య దొరికి పెద్దమనుషుల సమక్షంలో ఫైన్ రూపంలో పొలం, లక్షల్లో డబ్బు చెల్లించుకుని కాపురాలు చేసేవారు కూడా లేకపోలేదు. వివేకం లేకుంటే విషాదమే పట్టుకుని జైలుకు పంపారు.

## పాపిరెడ్డి నగర్ లో కులసంఘం పేరుతో రోడ్డు ను కబ్జా చేసి అక్రమ నిర్మాణం...

**– అడ్డుకోవాలంటూ డీసీ కి సంక్షేమ సంఘం నాయకుల ఫిర్యాదు...**




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కూకట్ పల్లి మండల్, ఆల్విన్ కాలనీ సర్కిల్ , వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ రోడ్ నెం.5, బ్లాక్. సిలో రోడ్డు ను యథేచ్ఛగా కబ్జా చేస్తూ కులసంఘం పేరుతో భవనాన్ని నిర్మించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఆ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతో బస్తి వాసులు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో అధికారులకు వినతులు అందించడంతో నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ఇటీవల భవన నిర్మాణం పూర్తి చేసుకుని మళ్ళీ మందుబాబులకు అడ్డాగా మారడంతో విషయం తెలుసుకున్న చంద్రారెడ్డి మంగళవారం బస్తి నేతలు, కాలనీ వాసులతో పెద్ద ఎత్తున ఉప కమిషనర్ చాముండేశ్వరిని కలిసి వినతి పత్రాన్ని అందిస్తూ అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసి బస్తి ప్రజలకు రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి తో పాటుగా నేతలు భగవంత రెడ్డి , కె. వెంకటేష్, ఏ.ప్రభాకర్, పి.శంకర్ రెడ్డి, డి.తిరుపతి రెడ్డి, ఏం.కనకా రెడ్డి, జి.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ మియాపూర్

**– స్కూల్ ఫీజు కడితేనే విద్యార్థులను స్కూలుకు రాణిస్తాము**
**– పరీక్షలు రాయనిస్తాము ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం**




**భారతీయ వెలుగు హైదరాబాద్**
మియాపూర్ లోని రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఫీజు కట్టలేదని విద్యార్థులను పరీక్ష రాయినికుండా ఆపేయడం జరిగింది. ఈ విద్యా వ్యవస్థలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను ఇబ్బందికి గురించడం జరుగుతుంది. ఏడాదికి కాను చిన్న మొత్తము బ్యాలెన్స్ ఉన్నా కూడా పరీక్షలు రాయినీయము స్కూలుకు రానివ్వము అనే ధోరణలో ప్రవేట్ స్కూల్ వ్యవస్థ నడుస్తుంది. కాబట్టి ఇటువంటి ప్రైవేట్ స్కూల్స్ పై వెంటనే విద్యాశాఖ అధికారులు రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇటువంటి స్కూల్స్ పై విద్యాశాఖ అధికారులు ఉక్కు పాదం మోపాలని విద్యార్థుల తల్లిదండ్రులు వారి యొక్క ఆవేదనను వ్యక్తపరిచారు

## బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

**ఇసి ఆదేవాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి**
**అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగిం చలేదు**
**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**

ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల పక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు.పశ్చిమబెంగాల్లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్లలో వెబ్కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యాంగం ప్రకారమే ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం మార్చి 11, 2026

# ఆస్కార్ వేదికపై 'యుద్ధం' చేస్తున్న ఇరానీ డైరెక్టర్ ఎవరంటే?

ఆకుల అమరయ్య భారతీయ వెలుగు
ప్రత్యేక ప్రతినిధి సీనియర్ జర్నలిస్ట్

సొంత దేశం ఆయన్ను 'దేశద్రోహి' అంటోంది. శత్రు దేశం ఆయన్ను 'విఘాతకుడు' అంటోంది.

ఇరాన్ పై అమెరికా యుద్ధం చేస్తోంది.. ఓ ఇరానియన్ డైరెక్టర్ ఆస్కార్ అవార్డ్ కోసం హాలీవుడ్ లో సమరం చేస్తున్నాడు..


కళ కళగా బతికితే ఆయన సినిమాకు ఆస్కార్ రావచ్చు.


శత్రువు శత్రువు మిత్రుడైతే రాకపోవచ్చు.

ఏదైనా మరో 5 రోజుల్లో తేల్తుంది. అసలు నిజం బయటికొస్తుంది.

ఆయన పేరు జఫర్ పనాహి. తీసిన సినిమా "ఇట్ వాజ్ జస్ట్ ఆన్ యాక్సిడెంట్". ఇదో అద్భుత పొలిటికల్ థ్రిల్లర్.

జఫర్ పనాహీ ఎలాంటోడంటే..చాలా మామూలోడు. మనవాళ్ల మాదిరి ఓ 5,6 వందల కోట్లతోనో, వేయి, 1500 మందిని బందెల దొడ్లో తోలో సినిమాలు తీయడు. ఇరాన్ ప్రస్తుత పాలకులు ఇంట్లోంచి కదిలితే కాళ్లు విరిచేస్తామంటే కూడా లెక్కచేయకుండా కొంపలోనే కెమెరా పెట్టి సినిమా తీసి ప్రపంచం మీదికి వదిలారు. ఇంకో ముచ్చటేమిటంటే.. ఈ సినిమాను ఇరాన్- ఆస్కార్ కు నామినేట్ చేయలేదు. ఫ్రాన్స్ చేసింది.




పేదరికం నుంచి ప్రపంచ వేదిక వరకు..

జఫర్ పనాహి ఓ నిరుపేద. 1960లో ఇరాన్‌లోని మియానేలో ఓ కార్మికుడి ఇంట్లో పుట్టారు. తండ్రి పెయింటర్. తల్లి గృహిణి. డబ్బుకి ఎప్పుడూ ఇబ్బందే. పేదలందరి లాగే జాఫర్ బతుకు కూడా. చిన్నతనంలో కూలీనాలీ చేశాడు. ఇక్కట్ల మధ్యే బాల్యం గడిపాడు. 12 ఏళ్ల వయసులో పలకాబలపం పక్కన బెట్టి నూనె బావుల్లో పన్జేశాడు. సినిమాలంటే పిచ్చి. పొట్టబోసుకోగా మిగిలిన డబ్బుతో సినిమాలు, షికార్లూ చేసేవారు.

20 ఏళ్ల వయసులో ఇరాన్-ఇరాక్ యుద్ధంలో సైనికుడి అవతారమెత్తి యుద్ధ రంగాన్ని సినీ ట్రైనింగ్ సెంటర్ గా మార్చుకున్నాడు. అప్పుడు తీసిన రీళ్లు ఆ తర్వాత చాలా కాలం పనికివచ్చాయి. యుద్ధం ముగిశాక, ఇరాన్ లెజెండరీ దర్శకుడు అబ్బాస్ కియారోస్తామి వద్ద శిష్యరికం చేశారు. 1995లో 'ది వైట్ బెలూన్'తో దర్శకుడిగా ప్రపంచ దృష్టిని ఆకర్షించారు.

ప్రస్తుతం ఆయనదో విచిత్ర పరిస్థితి. ఓవైపు సొంత ప్రభుత్వం ఆయనను 'దేశద్రోహి'గా ముద్ర వేసి జైల్లో పెడుతోంది. మరోవైపు శత్రుదేశం అమెరికా ఆయనను తమ 'రాజకీయ ప్రయోజనాల' కోసం వాడుకుంటే పోలా అనుకుంటోంది.

పనాహి కుటుంబమంతా ఆర్టిస్టులే. ఆయన భార్య పేరు తహెరెహ్ సైదీ. నర్సు. కాలేజీ రోజుల్లోనే ప్రేమలో పడి 1983లో పెళ్లి చేసుకున్నారు. ఇద్దరు పిల్లలు. కొడుకు పేరు పనాహ్ పనాహి. ఆయనా దర్శకుడే. ఆయన తీసిన 'హిట్ ది రోడ్' అనే సినిమా 2021లో సూపర్ హిట్.

కుమార్తె సోల్మాజ్ పనాహి థియేటర్ ఆర్టిస్టు. సినిమాలంటే మక్కువ. ప్రభుత్వ వేధింపులతో పడలేక ఇరాన్ విడిచి ఫ్రాన్స్‌కు పోయి పారిస్‌లో ఉంటోంది.

పనాహీ జీవితం చాలా సాదాసీదా. పెద్ద కార్లు, ఖరీదైన భవంతులు లేవు. తక్కువ ఖర్చుతో (లో-బడ్జెట్) సినిమాలు తీయడం ఆయనకు మంచినీళ్లు తాగినంత పని. సంపాదన కంటే మాట్లాడే హక్కుకే మక్కువ చూపుతారు.

పనాహీ సినిమాలన్నీ చిల్లర బతుకుల చుట్టూతానే తిరుగుతాయి. అవే అసాధారణ కథలంటారాయన. అంతమాత్రాన దేశద్రోహేమీ కాదు. దేశభక్తీ మెండే. "సర్కార్ ను మార్చడానికి సమరం చేయాల్నా" అని ప్రశ్నిస్తారు. ఒంటరిగా ఉంటే వంద ప్లస్ ఐదు, అమెరికా లాంటి శత్రువొస్తే 105 అంటాడు. అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యమెందుకూ అని నిలదీస్తారు. యుద్ధం వల్ల నష్టపోయేది సామాన్య ప్రజలేనంటాడు. మొత్తం మీద ఆయన శాంతి కాముకుడు, యుద్ధ వ్యతిరేకి.

జైలు తలుపుల మధ్య కెమెరా..

పనాహీపై 2010లో ఇరాన్ రిజీమ్ 20 ఏళ్ల సినిమా నిషేధం పెట్టింది. దేశం విడిచిపారిపోవద్దని మెలికా పెట్టింది. మొన్నటి మొన్న అంటే 2025 డిసెంబరులో మళ్లీ ఓ ఏడాది జైలు శిక్ష. 2026 మార్చి 10 నాటికి కూడా ఇల్లే కారాగారం. అయినా, ఆయన సినిమాలు ఆగలేదు. 'క్రియేటివ్ రెసిస్టెన్స్' అనే పద్ధతిని విడనాడలేదు.

అదెలాగంటే.. విలేఖరిలా మారతాడు, ఇంటికి అతిథులు వచ్చినట్టు, వేడుక జరుగుతున్నట్టు నటిస్తూ పక్కన కెమెరాలు పెట్టి షూటింగ్ చేస్తారు. ఐఫోనో, మరొకటో చేతబట్టి తీసిన ఫుటేజీని వీ పి ఎన్ ద్వారా క్లౌడ్‌కు పంపుతారు. పోలీసులు మెమరీ కార్డులు వెతికినా ఏమీ దొరకకుండా చేస్తారు. కుటుంబ సభ్యుల్నే నటులుగా మారుస్తాడు. "టాక్సీ" సినిమాలో మేనకోడలు, "క్లోజ్డ్ కర్టెన్"లో సహచరులే నటులు. 2011లో "దిస్ ఈజ్ నాట్ ఏ ఫిలిం"ను యు ఎస్ బి స్టిక్‌లో పెట్టి కేక్‌లో దాచి ఫ్రాన్స్‌కు పంపారు.

ప్రపంచంలోని మూడు ప్రధాన ఫిల్మ్ ఫెస్టివల్స్ (కాన్, బెర్లిన్, వెనిస్)లో ఆయనకు ఆయనే సాటి. కాన్‌లో "ఇట్ వాజ్ జస్ట్ ఆన్ యాక్సిడెంట్"కు పామ్ డి ఓర్ (2025), బెర్లిన్‌లో "టాక్సీ"కు గోల్డెన్ బేర్ (2015), వెనిస్‌లో "ది సర్కిల్"కు గోల్డెన్ లయన్ (2000) అవార్డులు వచ్చాయి.

ఇక, "ఇట్ వాజ్ జస్ట్ ఆన్ యాక్సిడెంట్" గురించి.. 2025లో విడుదలైన ఈ పొలిటికల్ థ్రిల్లర్, ఇరాన్ జైళ్లలో రాజకీయ ఖైదీల అనుభవాలను కళ్లకు కట్టినట్టు చూపిస్తుంది. ఇరాన్ వీధుల్లో ఒక చిన్న రోడ్డు ప్రమాదం... కారు మెకానిక్ వాహిద్ (వాహిద్ మొబస్సేరి) సహాయం చేయడానికి వెళ్తాడు. కానీ, ప్రమాదానికి గురైన వృద్ధుడి (మరియం అఫ్షారీ) కృత్రిమ కాలు చేసే 'క్లిక్-క్లాక్' శబ్దం వాహిద్‌ను గతానికి తీసుకెళ్తుంది. దశాబ్దాల క్రితం జైలులో కళ్లకు గంతలు కట్టి చిత్రహింసలు చేసిన అధికారి ఇతనేనని నమ్ముతాడు.




వాహిద్ తోటి మాజీ ఖైదీలతో కలిసి వృద్ధుడిని కిడ్నాప్ చేస్తాడు. ఒక నిర్మానుష్య ప్రాంతంలో 'రహస్య విచారణ' జరుగుతుంది. వృద్ధుడు తాను మామూలు పౌరుణ్ణని, కాలు యుద్ధంలో పోయిందని మొరపెట్టుకుంటాడు. కానీ ఖైదీలు "అతనే" అని, "కాదేమో" అని వాదించుకుంటూ కొంతసేపు మానసిక యుద్ధం చేసుకుంటారు. ముగింపులో వృద్ధుడు తానే అధికారి (ఎక్బాల్) అని ఒప్పుకుంటాడు, కానీ "నేను చేసింది నిబంధనల ప్రకారమే. నన్ను చంపితే అమరుణ్ణి అవుతా, వదిలేస్తే మామూలు మనిషిగా బతుకుతా" అంటాడు. ప్రతీకారం తీర్చుకోవాలా, వదిలేయాలా? అనే సందిగ్ధతలో సినిమా ముగుస్తుంది.

ఆస్కార్ బరిలో ఈ చిత్రానికి పోటీ తీవ్రం. అంతర్జాతీయ చిత్రంలో నార్వే "సెంటిమెంటల్ వ్యాల్యూ", బ్రెజిల్ "ది సీక్రెట్ ఏజెంట్"తో పోటీ. స్క్రీన్‌ప్లేలో "సిన్నర్స్" (16 నామినేషన్లు) బలమైన ప్రత్యర్థి. విమర్శకులు పనాహి రచనా నైపుణ్యానికి, భావోద్వేగాలకు బ్రహ్మరథం పడుతున్నారు. 70% స్క్రీన్‌ప్లే విభాగంలో పనాహీ సినిమా పోటీ పడుతోంది. ఎందుకంటే అక్కడ 'రచనా నైపుణ్యానికి' ప్రాధాన్యత ఉంది. "ప్రభుత్వం వేరు, కళాకారుడు వేరు" అనే భావన. ఫ్రాన్స్ లాబీయింగ్ అదనపు బలం. ఒకవేళ గెలిచినా, పనాహి హాజరుకాకపోవచ్చు. రాజకీయాలకు కళకు మధ్య జరుగుతున్న పోటీ ఇది. ఆస్కార్ ఓటర్లు 'స్ట్రగుల్ బిహైండ్ ది లెన్స్'ను (ఈ సినిమా తీయడానికి పడిన కష్టాన్ని) కళగానే చూస్తారని నమ్మిక. ప్రస్తుత యుద్ధ నేపథ్యంలో ఈ సినిమాకు అవార్డు ఇస్తే, అది ఇరాన్ ప్రజలకు మద్దతు. రాజకీయాలు కళను అణచివేస్తే? అప్పుడు మార్చి 15 'రాజకీయాలే కారణమే' అని చర్చ.

65 ఏళ్ల పనాహీకి సినిమా తీయడం ఊపిరి. "వారు నా చేతులకు సంకెళ్లు వేయగలరు, కానీ ఆలోచనలకు కాదు" అని చెబుతారు. ఒకవేళ ఆస్కార్ వస్తే, అది ఇరాన్ సినిమా చరిత్రలో మైలురాయి. యుద్ధ మేఘాల మధ్య శాంతి సందేశం. రాకపోయినా, పనాహీ కెమెరా ఆగదు. తెలుగు పాఠకులకు ఆయన కథ ఒక స్ఫూర్తి. పేదరికం, ఆంక్షలు ఎదుర్కొని కూడా కళతో అణచివేతపై పోరాడవచ్చునని మరోసారి నిరూపించవచ్చు. ఈలోపు మీరు"ఇట్ వాజ్ జస్ట్ ఆన్ యాక్సిడెంట్" సినిమాను మూబిలో చూడండి.

## లక్ష్యసాధనే ధ్యేయంగా పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలి

**– గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒక రోజు వొర్క్ షోప్ లో నిపుణులు**

**గజ్వేల్, మార్చి 10 భారతీయ వెలుగు**

స్థానిక గజ్వేల్ ప్రభుత్వ స్వయంప్రతిపత్తి డిగ్రీ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం మరియు ఙాఖజ సంయుక్త ఆధ్వర్యంలో "సివిల్ సర్వీసెస్ మరియు ఇతర పోటీ పరీక్షల వ్యూహాలపై అవగాహన" అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథి ప్రసంగం ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన పేస్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ డైరెక్టర్ మరియు ప్రముఖ సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ



డిగ్రీ 2వ మరియు 3వ సంవత్సరం విద్యార్థులు ఇప్పుడే తమ కెరీర్‌ను మలుచుకోవడానికి సరైన సమయమని అన్నారు. సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించడానికి అవసరమైన ప్రాథమిక అంశాలు, సమయ పాలన మరియు సాఫ్ట్ స్కిల్స్ ప్రాధాన్యతను ఆయన వివరించారు నిర్వహణ మరియు పర్యవేక్షణ ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ అధ్యక్షతన జరిగింది విద్యార్థులు ఇటువంటి సదస్సులను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వర్క్‌షాప్‌ను పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. కవిత సమర్థవంతంగా నిర్వహించి, విద్యార్థులకు పోటీ పరీక్షలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసే ప్రయత్నం చేశారు. లిలిసదస్సు ముఖ్యాంశాలు: డిగ్రీ పూర్తి కాకముందే సివిల్స్ ప్రిపరేషన్ ప్రారంభించే విధానం. మారుతున్న పరీక్షా సరళికి అనుగుణంగా వ్యూహాల మార్పు.గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించేందుకు మెళకువలు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్యాపకులు, ఙాఖజ సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కుషాయిగూడలో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి -- జమదగ్ని స్వామి కల్యాణ మహోత్సవం

**– ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హాజరు**

**కుత్బుల్లాపూర్, మార్చి 10 భారతీయ వెలుగు**

కుషాయిగూడలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి -- జమదగ్ని స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక గౌడ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**– అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష**

**కుత్బుల్లాపూర్, మార్చి 10 భారతీయ వెలుగు**

మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను



ఉద్దేశించి మాట్లాడుతూ, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ లభించి ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. కార్యక్రమం అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక గౌడ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్యానికి అండ

**ఎన్టీఆర్ నగర్ మహిళకు రెండో విడుతగా రూ.75 వేల ఎల్ఓసీ అందజేత -- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, మార్చి 10 భారతీయ వెలుగు**

పేద ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తుందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన బాణాల ప్రమీల ఆరోగ్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) నుంచి ఎల్ఓసీ మంజూరు చేయాలంటూ ఎమ్మెల్యేను ఆశ్రయించారు. ఆమె కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండో విడుతగా రూ.75,000 ఎల్ఓసీ మంజూరు చేయించి చెక్కును అందజేశారు. ఇదివరకు మొదటి విడుతగా రూ.1,00,000 ఇప్పటికే మంజూరైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైనప్పుడు ధైర్యంగా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిషోర్ చారి, యూత్ అధ్యక్షుడు దుడిమెట్ల సోమేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సదానంద్, నసీర్, ఆంజనేయులు, జయం చారి, వెంకటేష్, రమణరెడ్డి, బొంబాయి శ్రీనివాస్, కళ్లెం శ్రీనివాస్, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం సర్కిల్‌లో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**-ఇంటింటికీ చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి**
**– చెత్త ఇవ్వని ఇళ్ల గుర్తింపు, నివాసితులకు అవగాహన**

**కుత్బుల్లాపూర్, మార్చి 10 భారతీయ వెలుగు**

గాజులరామారం సర్కిల్ పరిధిలో నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త ఆటోలకు చెత్త ఇవ్వని కుటుంబాలను గుర్తించే కార్యక్రమంను అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమం సూరారం గ్రామం, హెచ్ఎంటీ సొసైటీ, షాపూర్‌నగర్, దేవేందర్ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ, పీపీ నగర్ కాలనీల్లో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ నిర్వహిస్తూ, పారిశుధ్య కార్మికులకు చెత్తను






అందజేయని ఇళ్లను అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారుల బృందం నివాసితులకు చెత్తను సరైన విధంగా పారవేయాల్సిన అవసరాన్ని వివరించారు. మున్సిపల్ పారిశుధ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలియజేస్తూ, ప్రతి ఇంటి నుండి చెత్తను క్రమం తప్పకుండా చెత్త ఆటోలకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, పారిశుధ్య అధికారులు, సిబ్బంది, కాలనీ నివాసితులు, యూసీడీ ఆర్‌పీలు, స్వయం సహాయక సంఘాల (౹ాం+) సభ్యులు, గాజులరామారం సర్కిల్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పారిశుధ్య పరిరక్షణలో ప్రజలు బాధ్యతగా వ్యవహరిస్తేనే నగరాన్ని శుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్‌లోని శ్రీ శ్రీ శ్రీ గొల్ల కేతమ్మ బలిజ మేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ పాల్గొనగా, ఆయనతో కలిసి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వాదాలు అందించారు. ఆలయ అభివృద్ధి కోసం కమిటీ చేస్తున్న సేవలను అభినందిస్తూ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవాలయం స్థానిక ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**గజ్వేల్ మార్చి 10, భారతీయ వెలుగు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం వార్షికోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు గత మూడు రోజులుగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ, రాజ శ్యామలాదేవి కాలభైరవ రాహు కేతువుల ప్రతిష్ట, అమ్మవారికి వెండి కిరీటం అలంకరణ, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,డాక్టర్ లింగం,కొమరవెల్లి శంకరయ్య మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని ఆలయ వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉంటుందని అన్నారు, పురోహితుల నంద బాల శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని దైవ నామ స్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీధర్, కైలాస ప్రభాకర్,పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం మార్చి 11, 2026

# రుద్రంగిలో నీటి కొరతతో ఎండిన పంటపొలాలు

» రైతులతో కలిసి పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



**భారతీయ వెలుగు ప్రతినిధి, వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో నీటి కొరతతో ఎండిపోయిన పంట పొలాలను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మల్యాల లింగయ్య తన రెండెకరాల వరి పంట నీరు లేక ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు బోర్లు వేసినా నీరు పడలేదని తెలిపారు. సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ కాళేశ్వరం జలాలను వెంటనే విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. నీటి కొరతతో పాటు విద్యుత్ కోతలు కూడా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, చేప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, దయ్యాల నారాయణ, సింగరావు గంగారెడ్డి, ఇర్గం రాజేశం, గసికంటి కొండయ్య, కదాసు లక్ష్మణ్, అల్లూరి గంగారెడ్డి, గజే నరేశ్, నర్సయ్య, గంగాధర్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పోలీసుల చేయూత



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన శేఖర్--రజిత దంపతుల పూరి గుడిసె సోమవారం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. గుడిసెలో ఉన్న సామగ్రి మొత్తం కాలిపోవడంతో కుటుంబం నిరాశ్రయులైంది. ఈ విషయం తెలుసుకున్న చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాండ్ల వెంకటేశ్వర్లు,ఎస్ఐ జిల్లెల రమేష్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం, వంట సామగ్రి, పాత్రలు, దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాడైపోయిన విద్యుత్ వైర్లు మార్చుకోవడం, వంట సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం వంటివి పాటించాలని సూచించారు.

## కాంగ్రెస్‌కు గుడ్‌బై... బీఆర్ఎస్‌లో చేరిన నాగుల రాముగౌడ్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించి, టికెట్టు రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నాగుల రాము గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహరావు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాముగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని భావించి పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాడి గజనందరావు, నరాల దేవేందర్, మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, పెద్ది రాజు, రాంపెల్లి రాంబాబు, మెండే రాజు, మణికంఠ, హరీష్, శివ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ మూడు రోజుల జైలు శిక్ష



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 10:**
రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్‌డ్రైవ్ లో దొరికిన 17 మందిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 15 మందికి రూ.30 వేల జరిమానా విధించారు. ఇద్దరి వ్యక్తికి రెండవసారి పట్టుబడగా మూడు రోజుల జైలు శిక్ష విధించారు. ఒక వ్యక్తి గోదావరిఖనిలో ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ ఉన్నాడు. మరొక వ్యక్తి ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ లో ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. సీఐ మాట్లాడుతూ వాహనం మద్యం తాగి వాహనం నడప రాదని నడిపినచో వారిపై చట్టరీత్య చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనానికి సంబంధించిన పత్రములు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సిఐ సూచించారు.

## 39వ డివిజన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 10:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 39వ డివిజన్ లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకువెళ్లాలని లక్ష్యంతో అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక చేపట్టారు. శివాజీ నగర్, మేదర్ బస్తి, లక్ష్మీనగర్, ప్రాంతంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు విద్యుత్తు సమస్యలు రహదారుల వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని సంబంధిత అధికారులతో సమస్యల పరిష్కారం కోసం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, డివిజన్ కార్పొరేటర్ తిప్పారపు మానస శరత్, డివిజన్ అధ్యక్షుడు యాకూబ్ పాషా, డివిజన్ ఆఫీసర్ మహేష్, శానిటరీ సూపర్వైజర్ గాంధీ, ఎలక్ట్రిషన్ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# అన్న ధాతలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం..

**– హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14 న హుజురాబాద్ లో**
**– రైతు ప్రజా సంఘాల నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డీ నిరవధిక నిరాహార దీక్ష .**
**– మద్దతు ప్రకటించిన రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**



**భారతీయ వెలుగు -హుజురాబాద్:**
రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటూ రైతులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని రైతు ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. రైతు భరోసా నిధులు విడుదల చేయాలని.
కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని,
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని , ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 14 ఐకాస, రైతు ప్రజా సంఘాల నాయకుడు ముచ్చా సమ్మిరెడ్డి హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా మంగళవారం హుజురాబాద్ లో ఐకాస రాష్ట్ర, వివిధ జిల్లాల ముఖ్య నేతలతో రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు తో పాటు రైతుమిత్ర ప్రజాసంఘాల అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి మాట్లాడుతూ అన్నదాతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ హుజురాబాద్ లో14 వ తేదీన నిరవరదిక నిరాహార దీక్షకు పూనుకున్న హుజురాబాద్ ప్రాంత రైతు ప్రజాసంఘాల నాయకుడు మచ్చా సమ్మిరెడ్డి కి మద్దతుగా తాము ఒక రోజు సంఘీభావం గా దీక్షలో పాల్గొంటున్నట్లు ప్రకటించారు.
రైతుల పంటల పై
ప్రస్తుతం అమలు జరుగుతున్న గిట్టు బాటు ధరలు అన్న దాతలకు ఏ మాత్రం ఆమోదయోగ్యంగా లేనే లేవని రైతులు పండించిన పంటలకు రైతులే గిట్టు బాటు ధరలను నిర్ణయించుకునే అవకాశం కల్పించే విధంగా జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకు రావాలని. గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితుల్లో కూలీల కొరత పెరుగుతోందని, ఖర్చులు బాగా పెరిగి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతుల వ్యవసాయరంగానికి చేయూత నిచేందుకు, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెరగడం తో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపితం చెయ్యాలంటే జాతీయ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ రంగాన్ని తక్షణమే అనుసంధానం చేయాలన్నారు.
రైతు భీమా వయోపరిమితిని 70ఏళ్లకు పెంచాలని, 50ఏళ్లు నిండిన రైతులకు నెలకు కనీసం 6వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేసారు. రైతు భరోసా నిధులు అసెంబ్లీ సమావేశాల కి ముందు రైతులకు వేయకపోతే 16 న వేలాది మంది రైతుల తో అసెంబ్లీ ముట్టడి స్థామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్న హుజురాబాద్ ప్రాంత రైతు ప్రజాసంఘాల నాయకుడు మచ్చా సమ్మిరెడ్డి,రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు,
రైతు మిత్ర ప్రజా సంఘాల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి, కార్యదర్శి పసుల స్వామి, ఓసి ఐకాస రాష్ట్ర నాయకులు ఎడ వెల్లి కొండాల్ రెడ్డి, పోరెడ్డి కిషన్ రెడ్డి,కొనిశెట్టి మునీందర్ కంకణాల సరోజన జనార్ధన్ రెడ్డి, కొన్నే సమ్మిరెడ్డి , వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చదువుల తల్లి

## సావిత్రిబాయిపూలే 129వ వర్ధంతి వేడుకలు



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 10:**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కపల్లి సురేష్ అధ్యక్షత వహించగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి,ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని, నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందని. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరిని తరిమి కొట్టిందని, ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి ని అని ఆయన అన్నారు. సమ్మక్క-సారక్క, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని, మహిళలు వంటింటికే పరిమితం కాదని, ఇంటికి పట్టిన బూజును ఎట్లా దులుపుతారో,దేశానికి పట్టిన మతోన్మాదాన్ని అట్లా దులపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అనుప్ సాయి, జశ్వంత్, అభిషేక్, చైత్ర, సాయి శరణ్య, అమీనా, ప్రహర్షిని తదితరులు పాల్గొన్నారు.

# సీఐఎస్ఎఫ్ 57వ రైజింగ్ డే వేడుకలు





**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), మార్చి 10:**
సీఐఎస్ఎఫ్ ఆర్ఎస్‌టీపీఎస్ 57వ రైసింగ్ డే వేడుకలను రామగుండంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆర్ఎస్‌టీపీఎస్ రామగుండం సిబ్బంది పరేడ్ గ్రౌండ్‌లో సాంప్రదాయిక సెరిమోనియల్ పరేడ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిని కమాండెంట్ చంచల్ సర్కార్, డిప్యూటీ కమాండెంట్లు ఎస్.ఏ.రాజు, ఓ.వి.కె.ఎస్.శాస్త్రి ఆత్మీయంగా స్వాగతించారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది పరేడ్‌లో ఉత్సాహంగా పాల్గొని క్రమశిక్షణను ప్రదర్శించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ సిబ్బంది తమ రూమ్ ఇంటర్వెన్షన్ డెమో ద్వారా ఆపరేషనల్ సిద్ధత, నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి చందన్ కుమార్ సమంత బెస్ట్ పరేడ్ కమాండర్, బెస్ట్ ప్లాటూన్ కు బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకలకు ఎన్టీపీసీ మేనేజ్‌మెంట్ సీనియర్ అధికారులు, సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది, సీఐఎస్ఎఫ్ కుటుంబ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేశంలోని ముఖ్యమైన పరిశ్రమల భద్రత కోసం సీఐఎస్ఎఫ్ అందిస్తున్న సేవలను అభినందించారు. సంస్థలను రక్షించడంలో సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాత్రను కొనియాడారు.

# దేశీయంగా 10శాతం ఎల్పిజి ఉత్పత్తి పెంపు

**– గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం**
**– పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు**
**– కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం**
**– కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ**
**– పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష**

దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉ త్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్‌పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్‌పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# ప్రగతి ప్రణాళిక అమలులో హుజురాబాద్ నెంబర్ వన్ గా ఉండాలి

**- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**- మున్సిపల్ చైర్ పర్సన్ పదవి బాధ్యతల స్వీకరణ**
**- హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వొడితల ప్రణవ్**



**భారతీయ వెలుగు -హుజరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో అమలు చేస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేయడంలో హుజురాబాద్ నంబర్ వన్ స్థానంలో ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. మంగళవారం హుజరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి, మాజీ రాజ్యసభ సభ్యులు రాజేశ్వర్ రావు, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి మున్సిపల్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో మున్సిపల్ చైర్పర్సన్ గా రొంటాల సువాసిని పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం మున్సిపల్ పాలకవర్గం తీసుకునే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి తనను ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సూచించినట్లు తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని, గ్రామాలు పట్టణాల అభివృద్ధి కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను రూపొందించిందన్నారు. హుజురాబాద్ పట్టణ అభివృద్ధి కోసం 300 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు అందించినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా హుజురాబాద్ ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. హుజురాబాద్ ను హరితవనంగా మార్చాలని, ఇప్పటి నుండే నర్సరీలను మరింత అభివృద్ధి చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించి హుజురాబాద్ ను హరితవనంగా మార్చాలన్నారు. ఢిల్లీ లాంటి మహానగరంలో వాయు కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాంటి పరిస్థితులు మన రాష్ట్రంలో రాకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. పట్టణంలో ఎటు చూసినా పచ్చదనం కనిపించేలా తీర్చిదిద్దాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలన్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తుందని, ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. సెల్ఫోన్ కు సాధ్యమైనంత దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. వాహనాలు నడిపేప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి అందరూ సహకరించాలన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కృషి..

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తున్నదన్నారు. మహిళలు స్వయం ఉపాధితో ఎదిగే విధంగా ప్రత్యేక రుణాలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం కౌన్సిలర్లను మంత్రి ఘనంగా సన్మానించారు.

**పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలి..**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

హుజురాబాద్ లో గెలుపొందిన కౌన్సిలర్లు పార్టీల కతీతంగా పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. వ్యక్తిగత స్వార్థ రాజకీయాల కోసం అభివృద్ధిని కుంటూ పడేసుకోవద్దని, ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్, ఆర్డీవో రమేష్ బాబు, ఏసీపీ మాధవి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి గౌతంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సయ్యద్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండి ఇమ్రాన్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, చిన్నారుల కోసం పౌష్టికాహార పంపిణీ
## -- అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 10** జమ్మికుంట పట్టణంలోని 27వ వార్డు కృష్ణ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార పథకాలపై అవగాహన కల్పిస్తూ పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు కోడిగుడ్లు, పౌష్టికాహార పదార్థాలు పంపిణీ చేయడంతో పాటు చిన్నారులకు బాలామృతం అందజేశారు. అలాగే చిన్నపిల్లల ఆరోగ్యవంతమైన పెరుగుదల కోసం తల్లులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నారుల కోసం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కూడా నిర్వహించి వారి విద్యా ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు.

అదేవిధంగా చిన్నారులకు కొత్త బట్టలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఇంకా చిన్నపిల్లలకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన కార్యక్రమం





నిర్వహించి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో పిల్లలకు మొదటి ఆహారం పెట్టారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగుతూ చిన్నారులు, తల్లిదండ్రులు ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 27వ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. తల్లులు తమ పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్నారుల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పద్మ, కెవికె ప్రశాంత్ మేడం, అంగన్వాడి టీచర్లు వినయశ్రీ, మల్లికా, ఆర్పీలు మంజుల, సంధ్య, ఆశా వర్కర్లు స్వప్న, సరిత పాల్గొన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జియం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 10:** సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ అర్.జి.1 ఏరియా ఆధ్వర్యంలో జియం కార్యాలయంలో జరిగిన కార్యాక్రమానికి కె.చంద్రశేఖర్ యస్.ఓ.టు జియం ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి



పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యస్.ఓ.టు జియం మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణిగా సావిత్రి భాయి పులే ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమములో డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎకౌంట్ ఆఫీసర్ మోహన్ రావు, సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి వి.దేవచారి ఫిట్ సెక్రటరి పల్లె అంజయ్య, పర్సనల్ మేనేజర్, అధికారులు సౌమ్య, రాజన్న, వేణు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, జియం కార్యలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 10**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు. తేది 15 - 3- 2026 న జరిగే ఇండియన్ "కల్చర్ అండ్ ఫోక్ ట్రెడిషన్స్ లిటరరీ రిఫ్లెక్షన్స్ అండ్ పెడగాజికల్ అప్రోచెస్ ఇన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్" అనే అంశంపై నిర్వహించబోతున్న జాతీయసదస్సు బ్రోచర్ ను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోటా విద్యాసంస్థల అధినేత డాక్టర్ డి అంజిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రాంతీయ సమన్వయ అధికారి డాక్టర్ ఏం సత్య ప్రకాష్, టిజిసి జిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, సదస్సు కన్వీనర్ ఎం. వెంకట్ రెడ్డి, సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ కన్నం రమేష్, బి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జమ్మికుంట మున్సిపల్ ప్రజాప్రతినిధులు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 10** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన రోంటాల సుహాసినిను జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తాజాగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో హుజూరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆమెను పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందించారు. పట్టణ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదలలో ఆమె నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం మున్సిపల్ పాలన పారదర్శకంగా కొనసాగాలని, ప్రజలకు అందుబాటులో ఉండేలా



సేవలు అందించాలని కోరారు.

జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ మాట్లాడుతూ హుజూరాబాద్ పట్టణ అభివృద్ధికి కొత్త ఊపిరి తీసుకురావాలని, ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పరిపాలన సాగించాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్, గడ్డం దీక్షిత్, శ్రావణ్ కుమార్, తిరుపతి, వినయ్, విష్ణు తదితరులు పాల్గొని చైర్ పర్సన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె పదవీకాలంలో హుజూరాబాద్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

అలాగే ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పరస్పరం పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మున్సిపల్ సేవల మెరుగుదల వంటి అంశాలపై చర్చించారు. ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగగా, ప్రజాప్రతినిధులు చైర్ పర్సన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆమెకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు.

## ఆత్మవిశ్వాసం విజయానికి తొలి మెట్టు.ధనపురి సాగర్

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చ్ 10**

హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ లోనీ గంజ్ హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు సంస్థ సభ్యుడు నక్క రాఘవేందర్ కూతురు నక్క జ్ఞానతిక జన్మదినం




సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షలను పండుగలాగా భావించాలని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని, ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా, ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే ప్రశ్నపత్రంను చదివి అర్థం చేసుకొని సమాధానం రాయడానికి పూనుకోవాలని సూచించారు. రాబోవు వార్షిక పరీక్షలో ఏ విద్యార్థి అయితే 555 పై మార్కులు సాధిస్తారు వారికి సంస్థ పక్షాన 2016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి సంస్థ కార్యదర్శి తోడుపునురీ తిరుపతి సభ్యులు నక్క రాఘవేందర్, ముని గోపాల్, మణికంట టి . శ్రీరామ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొత్తుల భూమి వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన ఘటన పై పోలీసు కేసు నమోదు చేసి పట్టణ రామకృష్ణ గౌడ్

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట మర్చి 10** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మంగ కొమరయ్య (తండ్రి పోచాలు) జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం, తన అన్న మంగ మల్లయ్యతో కలిసి పొత్తులుగా ఒక ఇంటి స్థలం కలిగి ఉన్నట్లు చెప్పారు. అయితే ఆ స్థలానికి సంబంధించిన విషయాల్లో తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, తన అన్న మంగ మల్లయ్య స్వయంగా ఆ స్థలంలో ఇంటి హద్దులు నిర్మించి, స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణానికి సిద్ధం చేసినట్లు తెలిపారు.

అంతేకాకుండా, 2026 మార్చి 9వ తేదీ రాత్రి సుమారు 8 గంటల 50 నిమిషాల సమయంలో ఫిర్యాదికి తెలియకుండా అదే పొత్తుల భూమిలో బోర్ వేయించేందుకు బోర్వెల్ యంత్రాన్ని తీసుకొచ్చినట్లు



తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఫిర్యాది వెంటనే అక్కడికి వెళ్లి "పొత్తులుగా ఉన్న భూమిలో ఎందుకు బోర్ వేస్తున్నారు?" అని ప్రశ్నించగా, అక్కడే తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నట్లు చెప్పారు.

ఈ వాగ్వాదం క్రమంగా గొడవగా మారి, మంగ మల్లయ్యతో పాటు అతని కుమారుడు మంగ రాజు, మల్లయ్య అల్లుడు గడ్డం రాజకుమార్, అతని బావ గడ్డం రవి కలిసి ఫిర్యాదిని మరియు అతని కుమారుడు అరవింద్‌ను తీవ్రంగా దూషిస్తూ బూతులు తిట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా నలుగురు కలిసి ఫిర్యాదిపై దాడి చేసి పిడుగులతో కొట్టి, తలపై రాయితో కొట్టినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ దాడిలో ఫిర్యాది గాయపడినట్లు సమాచారం.

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. భూమి వివాదం నేపథ్యంలో జరిగిన ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని, వాస్తవాలు వెలుగులోకి వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రమాణస్వీకారం లొ పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 10**

హుజురాబాద్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ సమావేశం..ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ రోంటాల సుహాసిని వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి,కౌన్సిలర్ ల పదవి బాధ్యతల స్వీకరణ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి అంబేద్కర్ చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ , ఇతర ముఖ్య నేతలు..మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ మున్సిపల్ పదవి బాధ్యతల స్వీకరించిన పర్సన్ రోంటాల సుహాసిని వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలిలకు శుభాకాంక్షలు





ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికల తరువాత అభివృద్ధి మన లక్ష్యం..మీ అందరి ఆశీర్వాదం తో హుజురాబాద్ లో అధికార పార్టీకి చెందిన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు..హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రభుత్వం సహకరిస్తుందని ఇంచార్జి మంత్రి తన మాట గా చెప్పారు..అభివృద్ధి



ఆకాంక్షించి అధికార పార్టీకి ప్రజలు అవకాశం కల్పించారు..పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు,ఉపాధి అవకాశాలు,తాగునీరు ,డ్రైనేజీ , విద్యుత్ లైన్ లు ఇలా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంది..హుజురాబాద్ చైర్మన్ 300 కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలు ఇచ్చారు..జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి హుజురాబాద్ అభివృద్ధి చేస్తాం..మ్యాచ్ 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ తీసుకున్నాం..పరిసరాల పరిశుభ్రత,నో డ్రగ్స్ ,సురక్షిత భద్రత , పెండింగ్ ఫైల్ క్లియరెన్స్ లాంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది..మహిళా సంఘాల సభ్యుల ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత చేసుకోవాలి.. ఫైల్స్ క్లియరెన్స్ అధికారుల బాధ్యత..ఈ వ్యర్థాల సేకరణ చేసి పడిపోయిన టీవీ ఫ్రిడ్జ్ వాషింగ్ మెషీన్ లాంటివి రీసైక్లింగ్ కి ఇవ్వాలి.వచ్చే వర్షాకాలం లో అందరు మొక్కలు నాటాలి దేశ రాజధాని లో జీవించే పరిస్థితి లేదు.. అక్కడి పరిస్థితి ఇక్కడికి రావద్దు..ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలి.. స్టీల్ వస్తువులు వాడాలి..ప్రభుత్వ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజల సహకారం కావాలి..ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి అరైవ్ అలైవ్ పోలీస్ రవాణా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తుంది.. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి..పిల్లల భద్రత ముఖ్యమైంది..నో డ్రగ్స్ ,గంజాయి కి దూరంగా ఉండాలి.. వ్యవసాయ సంబద కార్యక్రమాలు నిర్వహించాలి..ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి.. విద్య ముఖ్యం ఉన్నత చదువులు చదివినా కుటుంబాలు మాత్రమే అభివృద్ధి జరుగుతున్నాయి..పిల్లలకు ఆటలు ఆడించాలి.. పాటలు పాడించాలి.. ఫిజికల్ యాక్టివిటీ పెంచాలి..రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యం తో ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాం..మహా లక్ష్మీ ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.. 300 కోట్ల జీరో టికెట్స్ ద్వారా 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేస్తుంది మహిళలకు బస్సుల యజమానులను చేసింది.. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు , సోలార్ పవర్ ప్లాంట్ లు , పెట్రోల్ బంకులు ఇలా మహిళా సంఘాలు నిర్వహిస్తుంది..హుజురాబాద్ పాలకవర్గాన్ని అభినందిస్తున్న ప్రతి రోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు..ఈ ప్రాంత మాజీ పార్లమెంట్ సభ్యుడిగా రాష్ట్ర మంత్రిగా హుజురాబాద్ అభివృద్ధికి నేను మీకు అండగా ఉంటా..మున్సిపల్ , మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహించాలి..కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ముందుండాలి నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఆనాడు ఉన్న మున్సిపల్ మంత్రి తో వచ్చిన నాలుగు మున్సిపాలిటీ లలో హుజురాబాద్ కూడా మున్సిపాలిటీ ఏర్పడింది..

## ఇల్లందకుంటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**– మహిళా ఉపాధ్యాయులకు 'వాసవి క్లబ్' ఘన సన్మానం**

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట , మార్చి 10**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట మండల కేంద్రంలో వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళా శక్తికి అరుదైన గౌరవం లభించింది. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను, విద్యాశాఖ సిబ్బందిని వాసవి క్లబ్ వారు ఘనంగా సన్మానించారు.విద్యామూర్తులకు గౌరవం సమాజ నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడుతూ, కింది వారిని శాలువాలతో సత్కరించి, వందనం సమర్పించారు.తస్నీన్ నజ్నీన్, అన్నపూర్ణ, ఉమాదేవి (ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు)వరలక్ష్మి (ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు)వనిత (సి.ఆర్.పి)తిరుమల (ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్) కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు ఈ సేవా కార్యక్రమానికి వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ బాధ్యులు నాయకత్వం వహించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కండెం వేణు,సెక్రటరీ చిదురాల వెంకటేశ్వర్లు,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నూక సరిత,సెక్రటరీ గుండా రజనీ, ట్రెజరర్ గోలి శకుంతల, రీజినల్ సెక్రెటరీ గుండా కేదారి, సభ్యులు కండెం రేఖ, గుండా శ్రీనివాస్ (పూర్వ సెక్రటరీ), చందుపట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డుల పర్యటన

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 10**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 21, 6, 7వ వార్డులను మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి వార్డులో సమర్థవంతంగా అమలు కావాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను అధికారులు గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని చెప్పారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

పర్యటన సందర్భంగా కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్, ఫిరోజ్ స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు నాణ్యతగా మరియు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో టీపీవో శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్, ఏఈ వికాస్, శ్రీకాంత్, సంబంధిత వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వార్డుల్లో పర్యటించిన అనంతరం ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు.

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ అవుతాయని, పట్టణ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.







## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నాయకుల సస్పెన్షన్

**– డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2026 మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా, రెబల్స్‌గా పోటీ చేసిన అభ్యర్థులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున వారిని సస్పెండ్ చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సస్పెన్షన్ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరిగా మారిందని అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో నాగుల రాము గౌడ్, హైమద్ పాషా (అడ్డు), కుమ్మరి శేఖర్, ఇర్ఫాన్‌లను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో వెంగళ అశోక్, శ్రీరాముల వెంకటేశం, శరణ్య, బూర యాదగిరిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట అర్థశాస్త్ర విభాగ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 10**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కల్పించే ఉద్దేశంతో క్షేత్ర పర్యటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్థశాస్త్ర విభాగానికి చెందిన విద్యార్థులు మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి మార్కెట్ వ్యవస్థ, కొనుగోలు-అమ్మకాల విధానం గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

పర్యటనలో భాగంగా విద్యార్థిని-విద్యార్థులు మార్కెట్‌లో జరుగుతున్న పత్తి, వివిధ రకాల ధాన్యాల కొనుగోలు-అమ్మకాల విధానాలను ఆసక్తిగా పరిశీలించారు. రైతులు తమ పంటలను మార్కెట్‌కు తీసుకువచ్చి ఎలా విక్రయిస్తున్నారు, వ్యాపారులు ఎలా కొనుగోలు చేస్తున్నారు, కమిషన్ ఏజెంట్లు ఈ వ్యవస్థలో ఎలా పాత్ర పోషిస్తున్నారు అనే అంశాలను విద్యార్థులు దగ్గరగా గమనించారు.

అదేవిధంగా మార్కెట్‌లో అమలవుతున్న బహిరంగ వేలం పద్ధతి, అలాగే (ఈ-నామ్ ) విధానం ద్వారా కొనుగోలు-అమ్మకాలు ఎలా జరుగుతున్నాయో అధ్యాపకుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు తెలుసుకున్నారు. రైతులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లతో విద్యార్థులు ముఖాముఖి మాట్లాడి మార్కెట్ పరిస్థితులు, ధరల నిర్ణయం, రైతులకు ఎదురయ్యే సమస్యలు వంటి విషయాలపై అవగాహన పొందారు.

ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రాజు విద్యార్థులకు మార్కెట్ కమిటీ విధులు, బాధ్యతలు, రైతులకు అందించే సేవలు, ప్రభుత్వ విధానాల అమలు గురించి వివరించారు. వ్యవసాయ ఉత్పత్తుల సరైన ధర రైతులకు అందేలా మార్కెట్ కమిటీ ఎలా పనిచేస్తుందో కూడా ఆయన వివరించారు.

ఈ క్షేత్ర పర్యటన విద్యార్థులకు పుస్తకాలలో చదివే ఆర్థిక సూత్రాలను ప్రాయోగికంగా అర్థం చేసుకునే మంచి అవకాశం కల్పించిందని అధ్యాపకులు తెలిపారు. మార్కెట్ వ్యవస్థ, ధరల నిర్ణయం, సరఫరా-డిమాండ్ వంటి ఆర్థిక అంశాలపై ప్రత్యక్ష అనుభవం కలిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే. రాజేంద్రం, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కే. మాధవి, ఆఫీస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఈ. రవి పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. మొత్తం 30 మంది విద్యార్థులు ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.





## విజయవాడ హైవేపై ప్రమాదంలో ప్రమాదం

**– ఆగివున్న వాహనాలను ఢీకొన్న లారీ**

నార్కట్‌పల్లి వద్ద హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓవర్‌టేక్ చేస్తున్న సమయంలో బస్సు, లారీ ఢీకొన్నాయి. దీంతో రోడ్డు పక్కన వాహనాలను ఆపి మాట్లాడుకుంటుండగా.. మరో లారీ వచ్చి ఆగివున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు బస్సు డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందగా.. బస్సు క్లీనర్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున సుమారు 2.30 గంటల ప్రాంతంలో కాకినాడ వైపు వెళ్తున్న మోజో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, రాజమండ్రి వైపు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఒకదానికొకటి స్వల్పంగా తగిలాయి. దీంతో రెండు వాహనాల డ్రైవర్లు పక్కన ఆపి మాట్లాడుకుంటున్నారు. అది గమనించిన మరో ట్రావెల్ బస్సు కూడా అక్కడ ఆపారు. ఆ బస్సు డ్రైవర్లు శ్రీనివాస్, బంగారయ్య వచ్చి గొడవ గురించి చర్చించారు. ఇంతలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వస్తున్న లారీ.. అతివేగంతో దూసుకొచ్చి ఆపివున్న లారీని ఢీకొట్టింది. దీంతో నలుగురు వ్యక్తులు రెండు లారీల మధ్య నలిగిపోయారు. ఈ ఘటనలో రెండో బస్సు డ్రైవర్లు శ్రీనివాస్, బంగారయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మొదటి బస్సు క్లీనర్ సురేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు డ్రైవర్ల మృతదేహాలను నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. క్షతగాత్రులను చికిత్స కోసం తరలించారు. ఇక మూడు వాహనాలను పోలీసులు స్టేషన్‌కు తరలించి, రహదారిపై ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలి

**– ప్రజా పాలన,ప్రగతి పథం తో మరింత అభివృద్ధి**
**–ప్రస్తుత వేసవి లో నీటి సమస్య వస్తే అధికారులే బాధ్యత వహించాలి**
**–ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక సమన్వయ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**భారతీయ వెలుగు – భీమదేవరపల్లి:**

గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టి కృషితో పనిచేయాలని బీసీ సంక్షేమం, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ రైతు వేదికలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక పై ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులతో పాటు, ప్రజాప్రతినిధులపై ఉన్నదన్నారు. తాత్కాలిక ప్రణాళికలతో నీటి ఎద్దడి లేకుండా సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాల్లో నీటి సమస్య వస్తే అధికారలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తిచేసి ఆర్థిక లబ్ధి పొందాలన్నారు. రాబోయే ఎప్రిల్ మాసంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని వెల్లడించారు. గ్రామస్తులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలను చదివిస్తే గ్రామాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం రైతులు సహకరిస్తే తొందరగా పనులు పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి, ఆర్డీవో రమేష్ రాథోడ్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప

18



TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం మార్చి 11, 2026

# మేయర్ ను కలిసిన ఆర్జీ 1 ఏరియా సెక్యూరిటీ సిబ్బంది

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 10:** రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామిని పదవి చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆర్జీ 1 ఏరియా సెక్యూరిటీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.



కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీ, నయీమ్, బోయిన ఓదెలు, ఎం తిరుపతి, రాధాకృష్ణ, ఎండి అస్లం ఉన్నారు.

# వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాల మనోహర్ చేరిక..

– రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చేరాల మనోహర్

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 10లి**



ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చేరాల మనోహర్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రణవ్ బాబు చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరినట్టుగా మనోహర్ తెలిపారు ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కాశిరెడ్డి రామకృష్ణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడూరు స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, బండారి సదానందం, కాజీపేట శ్రీనివాస్, పొద్దుటూరు స్వామి రెడ్డి ,విల్సన్ సంపత్ గౌడ్, చేరాల హరికృష్ణ ,సురా కంటి తిరుపతిరెడ్డి, బైరవైన సదానందం ,గౌతం రెడ్డి ,నానాజీ ,చేరాలు, కుర్రే రవి తదితరులు పాల్గొన్నారు

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి

– డాక్టర్ సంగని మల్లేశ్వర్, ఫూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు

**భారతీయ వెలుగు -హన్మకొండ:** స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి సావిత్రి బాయి ఫూలే అని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. ఈ రోజు కాకతీయ విశ్వవిద్యాలయం, దూరవిద్యా కేంద్రం ప్రాంగణంలో ఫూలే



ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి ఫూలే 129వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా ఫూలే ఆశయ సాధన సమితి (పాస్ ) డాక్టర్ మల్లేశ్వర్ ముందుగా చదువుల తల్లి సావిత్రి బాయి విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం మాట్లాడుతూ.. అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి... అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి అని అన్నారు. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత గొప్పదని కొనియాడారు.స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి స్ఫూర్తి తో ప్రతి మహిళా విద్యా బుద్ధులు నేర్పించేందుకు కృషి చేయాలనీ అన్నారు' ఈ కార్యక్రమంలో ఫూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, ఆకా రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగాల సుధాకర్,జిల్లా కార్యదర్శి డాక్టర్ ఏ సంపత్ కుమార్,విజయ్, మంద శ్యాం, గైని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -ప్రగతిప్రణాళిక.పాట ఆవిష్కరించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు.

**భారతీయ వెలుగు ప్రతినిధి వీణవంక మర్చి 10** కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి గాయకులు టిపిసిసి సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న



ముదిరాజ్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తను రాసి పాడిన పాటను ఈరోజు హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కార్యాలయంలో తన చేతులమీదుగా ఆవిష్కరణ చేసినారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న తీరుపై ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గోనెల సమ్మన్న ముదిరాజ్ చాలా అద్భుతంగా రాసి పాడారని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, కోశాధికారి (సింగర్)తాటిపల్లి జంపన్న, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల ఎల్లారెడ్డి,వీణవంక మండల ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లేర్ల కిరణ్ గుప్తా వీణవంక మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్ డ్రైవర్లు--ఓనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట, మార్చి 10:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద మంగళవారం జమ్మికుంట కార్ డ్రైవర్లు అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావిద్)లను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు యాంసాని శంకరయ్య నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణంలోని కార్ డ్రైవర్లు, కార్ ఓనర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా డ్రైవర్లు, ఓనర్లు చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌లకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి తమ అభినందనలు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలు, అభ్యర్థనలను మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు యాంసాని శంకరయ్య మాట్లాడుతూ పట్టణంలో కార్ డ్రైవర్లు అనేక సంవత్సరాలుగా ఈ వృత్తిని నమ్ముకొని కుటుంబాలను పోషిస్తున్నారని తెలిపారు. రోజువారీగా ప్రజలను సమీప, సుదూర ప్రాంతాలకు సురక్షితంగా తరలిస్తూ తమ సేవలను అందిస్తున్నప్పటికీ, పలు సమస్యలను



ఎదుర్కొంటున్నారని చెప్పారు. ముఖ్యంగా పార్కింగ్ స్థలం, డ్రైవర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

దీనికి స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ కార్ డ్రైవర్లు సమాజానికి ఎంతో ముఖ్యమైన సేవ చేస్తున్నారని అన్నారు. ఎండ, వర్షం అనే తేడా లేకుండా రోజంతా కష్టపడి ప్రజలను గమ్యస్థానాలకు చేర్చే డ్రైవర్లు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్ వృత్తిని ఆధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్న డ్రైవర్లు, ఓనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అదేవిధంగా డ్రైవర్లకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ తరఫున సహకారం అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావిద్) మాట్లాడుతూ కార్ డ్రైవర్లు పట్టణ రవాణా వ్యవస్థలో ముఖ్యమైన భాగమని అన్నారు. డ్రైవర్ల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకోవడానికి మున్సిపల్ యాజమాన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మాచర్ల వినయ్, ఎండి రఫీక్, కనికే రవి, తిరుపతి, మడిపల్లి శ్రీనివాస్, రాచపల్లి అక్బర్, రాజేందర్, బాట శీను, డాన్ శ్రీను, అవినాష్, రాము, టైసన్ రవి, మిర్యాలకర్ రాజు, ధార శ్రావణ్, కొమురయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

# ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 10** జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం విద్యార్థులను కలుసుకుని వారికి పరీక్షల్లో శతశాతం విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన పరీక్షా ప్యాడ్లు, నోటుబుక్స్, పెన్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థులు విద్యలో రాణించాలని ఆకాంక్షిస్తూ బాసర సరస్వతి మాత పూజ నిర్వహించి, పూజలో ఆశీర్వాదంగా వచ్చిన పెన్స్‌ను విద్యార్థులకు





అందజేశారు. పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో రాసి మంచి ఫలితాలు సాధించాలని వారికి “ఆల్ ది బెస్ట్” తెలిపారు.

ఈ సందర్భంగా పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని సూచించారు. విద్యతోనే భవిష్యత్తు మారుతుందని, ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని ఆమె ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వేణుగోపాల్, వావిలాల మాజీ ఎంపీటీసీ బొమ్మకంటి మహేంద్రాచారి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.


# 7వ వార్డు ఆర్పీ నిర్వాకం... ఒకే వ్యక్తికి మూడు ఓట్లు... ఇదేనా


– ప్రజాస్వామ్యం? అధికారుల కళ్ల ముందే అక్రమాలా?

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 10** కరీంనగర్ జిల్లా,జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఓటర్ జాబితా వ్యవహారం ఇప్పుడు పెద్ద వివాదానికి దారి తీసింది. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటుహక్కును కాపాడాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తే నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘించినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది.

మహిళా సంఘాల ఆర్పీగా పనిచేస్తూనే బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ)గా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ తన స్వంత ఓటునే ఒకే వార్డులో మూడు వేర్వేరు చిరునామాలతో నమోదు చేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే వ్యక్తి పేరుతో మూడు చోట్ల ఓటు నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థను ఎగతాళి చేసినట్టే అని స్థానికులు మండిపడుతున్నారు.


సాధారణంగా బిఎల్ఓలకు ఓటరు జాబితా శుద్ధి చేయడం, దొంగ ఓట్లను గుర్తించి తొలగించడం, కొత్త ఓటర్ల పేర్లు చేర్చడం, మరణించిన వారి పేర్లు తొలగించడం వంటి కీలక బాధ్యతలు ఉంటాయి. కానీ




అలాంటి బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తే స్వయంగా మూడు చోట్ల ఓటు నమోదు చేసుకోవడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని ప్రజలు విమర్శిస్తున్నారు.

ఇది సాధారణ పొరపాటు కాదని, వ్యవస్థలోని లోపాలను దుర్వినియోగం చేసుకున్న ఉదాహరణగా భావిస్తున్నారు. “కంచె చేను మేస్తే రైతు ఏం చేయాలి” అన్నట్టు పరిస్థితి తయారైందని వార్డు ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.




ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులు నిజంగానే తెలియకుండా ఉన్నారా? లేక అధికారుల అండదండలతోనే ఇలాంటి అక్రమాలు కొనసాగుతున్నాయా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఒకే వ్యక్తికి మూడు ఓట్లు నమోదు కావడం వెనుక పెద్ద ఎత్తున నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక చర్య ఉందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రజాస్వామ్యానికి మూలమైన ఓటుహక్కును ఇలా అపహాస్యం చేయడం తీవ్రంగా ఖండనీయమని స్థానికులు అంటున్నారు. వెంటనే ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అంతేకాకుండా సంబంధిత మహిళను ఆర్పీ బిఎల్ఓ

# ఘనంగా నాగుర్ల జన్మదిన వేడుకలు

– కేకు మరియు పండ్లను పంపిణీ చేసిన ఆరె సంఘం నాయకులు

**భారతీయ వెలుగు హనుమకొండ** ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా మరియు ఆరె కుల విద్యావంతుల వేదిక సంయుక్త నిర్వహణలో ప్రియతమ నాయకులు,ఆరె సంక్షేమ సంఘం మరియు ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు (నవత వెంకన్న ) జన్మదినం సందర్భంగా మంగళవారం రోజున హనుమకొండ లోని వారి నివాసంలో కేక్ కట్ చేసి,పండ్లను పంపిణీ చేసి,నాగుర్ల వెంకన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరె సంఘం నాయకులు పేర్వాల లింగమూర్తి,కొల్లూరి కండే రావు,డాక్టర్ మోటె చిరంజీవి మాట్లాడుతూ ఆపదలో



ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేటువంటి నాయకుడు నాగుర్ల వెంకన్న అని,ఉద్యమకారుడిగా అనేకమంది ఉద్యమకారులను ఆదుకున్నటువంటి నేతగా గుర్తింపు పొందాడన్నారు. ఆపద కాలంలో పార్టీకి అండగా ఉంటున్నటువంటి ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లును రానున్న రాజ్యసభ ఎన్నికలలో టికెట్ ఇచ్చి రాజ్యసభకు పంపాలని కేసీఆర్,కెటీఆర్ గార్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొల్లూరి కండె రావు,ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా. మోటె చిరంజీవి,ఆరె సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వాడికారి బాబురావు,గౌరవ సలహాదారులు పేర్వాల లింగమూర్తి, కోశాధికారి లోనే దీపక్ జి,రాష్ట్ర గౌరవ సలహాదారుడు మారుజోడు నరసింహారావు,హనుమకొండ మండల అధ్యక్షులు శివాజీ,జిల్లా నాయకులు నిరంజన్ రావు,చందర్రావు,రంపిస మనోహర్ రావు,రవీందర్, విద్యావంతుల వేదిక నాయకులు లడే శివ,కొలే కృష్ణ,అంబీరు శ్రీకాంత్,ఏకాంబ చిరంజీవి, లాండిగా రమేష్,ప్రకాష్, నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్కూలుకు రాని హెచ్ఎం.. తాళం వేసిన విద్యార్థులు!

**సర్పంచ్ ఇంటికి క్యూ కట్టిన స్టూడెంట్స్: రవికుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి - ఎస్ఎఫ్ఐ డిమాండ్**








షాద్ నగర్. ఫరూక్ నగర్, మార్చి 10: భారతీయ వెలుగు

సారూ.. జరా మా స్కూల్ దిక్కు చూడు..” అంటూ విద్యార్థులు రోడ్డెక్కిన ఘటన రంగారెడ్డి జిల్లాలో సంచలనం సృష్టించింది. షాద్ నగర్ నియోజకవర్గం ఫరక్ నగర్ మండలం విట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ విధి నిర్వహణలో ఘోరంగా విఫలమవుతున్నారని ఆరోపిస్తూ మంగళవారం విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు.

ఘటన వివరాల్లోకి వెళ్తే..

విట్యాల హైస్కూల్‌లో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ క్రమం తప్పకుండా పాఠశాలకు రావడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ వచ్చినా తరగతి గదిలో పాఠాలు చెప్పడం మానేసి, నిరంతరం ఫోన్‌లోనే మునిగితేలుతున్నారని వారు వాపోతున్నారు. దీంతో విసిగిపోయిన విద్యార్థులు మంగళవారం స్కూలుకు తాళం వేసి, నేరుగా స్థానిక సర్పంచ్ ఇంటికి వెళ్లి తమ గోడు వెళ్లబోసుకున్నారు.

ఎస్ఎఫ్ఐ ఆగ్రహం అధికారులకు ఫిర్యాదు

ఈ విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ తన బృందంతో కలిసి విద్యార్థులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని నమ్మి వచ్చే పేద విద్యార్థుల భవిష్యత్తుతో హెచ్ఎం రవికుమార్ ఆడుకుంటున్నారని విద్యార్థులకు కనీసం అందాల్సిన స్నాక్స్ (అల్పాహారం) కూడా ఇవ్వడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు” అని మండిపడ్డారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న హెచ్ఎం రవికుమార్‌పై తక్షణమే విచారణ జరపాలి.

ఆయన్ను వెంటనే విధుల్లోంచి సస్పెండ్ చేయాలి.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి.

ప్రభుత్వ స్కూళ్లకు పిల్లలను పంపడానికి తల్లిదండ్రులు ఎందుకు వెనకాడుతున్నారో ఇటువంటి సంఘటనలే అద్దం పడుతున్నాయని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ నిరసనలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, బన్నీ, చెర్రీ తదితరులు పాల్గొని విద్యాధికారులకు వినతిపత్రం అందజేశారు.

## పి.పి.ఎల్ సీజన్ 2ను విజయవంతం చేద్దాం

భారతీయ వెలుగు పరిగి







వికారాబాద్ జిల్లా పరిగి లో జరగబోయే పిపిఎల్ సీజన్ 2 ఏప్రిల్ నెలలో ప్రారంభమవుతుందని పి. పి.ఎల్ సీజన్ 2 నిర్వాహకులు పేర్కొన్నారు. ఈనెల మార్చి 11 నుండి మ్యాచ్ లో ఆడే ప్లేయర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోగలరని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మార్చి 11వ తేదీ నుంచి మూడు రోజులపాటు ప్లేయర్లు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.గత పిపిల్ కంటే ఈసారి మరింత అద్భుతంగా నిర్వహిస్తామని వారు అన్నారు.గత సీజన్ లో బెట్టింగ్ ,మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని అపోహలు వచ్చాయి ఈ సారి ప్లేయర్స్ ఎవరైనా ఇలా చేస్తే వారిని టోర్నమెంట్ నుంచి తొలగించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.పి. పి.ఎల్ సీజన్ 2 నిర్వహించడానిని ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ప్లేయర్స్ ప్రతిభను బయటికి తీయడం తప్ప మరి ఏమి లేదని అన్నారు. రిజిస్ట్రేషన్ అనంతరం ఆక్షన్ తేదీని ప్రకటిస్తామని వారు తెలిపారు.రూల్స్ నీ అతిక్రమిస్తే కచ్చితంగా టోర్నమెంట్ నుంచి వారిని తొలగించడం జరుగుతుందని అన్నారు.ఈ మ్యాచ్ లు ఆడడానికి పరిగి నియోజకవర్గం అన్ని మండలాల నుండి ప్లేయర్స్ రావడం జరుగుతుందని అన్నారు. పిపిఎల్ సీజన్ 2 మ్యాచ్ ను విజయవంతం చేయగలరని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో షోహెబ్, మహమూద్, వెంకట్రాంరెడ్డి,ఆదిల్, మహమ్మద్ అంజద్, కౌన్సిలర్ లు మీడిగడ్డ శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ఆర్టీసీ డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




భారతీయ వెలుగు పరిగి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పరిగి ఆర్టీసీ డిపోలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళల సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మహిళ సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక 6 గ్యారంటీలలో మహాలక్ష్మి పథకం మొట్టమొదటి పథకం అని నేటికి ఆ పథకం ప్రజాదరణ పొంది మంచి సత్ఫలితాలను అందిస్తుందని అన్ని రంగాల్లో మహిళలు రాణించి సమసమాజ నిర్మాణంలో వారి భాగస్వామ్యం ఉండాలని వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిఎం.కృష్ణమూర్తి, సోమ్లా నాయక్ , మధుసూదన్, విజయ, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ప్రజల భాగస్వామ్యంతో ప్రగతి ప్రణాళిక విజయవంతం..

**అభివృద్ధి దిశగా షాద్‌నగర్ మున్సిపాలిటీ అడుగులు.. బస్టాండులో పారిశుద్ధ కార్యక్రమం ప్రజలకు పిలుపునిచ్చిన చైర్మన్..**



భారతీయ వెలుగు /10 మార్చ్ షాద్ నగర్

షాద్ నగర్ పట్టణాన్ని శుభ్రంగా, అభివృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ చేపడుతున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా షాద్‌నగర్ పట్టణాన్ని షాన్‌దార్ షాద్‌నగర్ గా మార్చడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం పట్టణంలోని 18వ మరియు 26వ వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ బస్టాండ్ ప్రాంతంలో పారిశుద్ధ కార్యక్రమం చేపట్టి పరిసరాలను శు భ్రపరిచారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పారిశుద్ధత కార్యక్రమాల్లో పాల్గొని పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఎస్పీ శివతో పాటు కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, దిలీప్ కుమార్, సంతోషి భాయ్, చందూలాల్, శంకర్, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చ్ 10

చేగుంట మండల పరిదిలోని అనంతసాగర్ గ్రామం లో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో మంగళవారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులైన ఫర్జానా, జ్యోతి ,శ్రావ్య, రజిత,చంద్రకళ ను సత్యనారాయణ, రాఘవేంద్ర, రంజిత్, ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

భారతీయ వెలుగు పరిగి



సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు తాహేర్ అలీ, భాస్కర్,రవికుమార్, మీదిగడ్డ శ్రీనివాస్, నరేష్ యాదవ్, బలాల, కమల్ అబ్దుల్ ఖాన్,సామ్య తదితరులు పాల్గొన్నారు.

## 10 వ రోజుకు చేరిన ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్.

**ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ వెల్లడి.**





కేశంపేట రూరల్,మార్చి 10: భారతీయ వెలుగు

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కొత్తపేట లో 10వ రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయన్నారు ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ శ్రీకాంత్..మంగళవారం సెకండ్ ఇయర్స్ ఎగ్జామ్స్ పేపర్స్ నిర్వహించగా,ఎకనామిక్స్ 2,ఫిజిక్స్ 2 పేపర్స్ కేటాయించారన్నారు.ఈ పరీక్ష కేంద్రానికి మొత్తం 164 మంది విద్యార్థులను కేటాయించగా,163మంది హాజరవగా,ఒక విద్యార్థి ఆబ్సెంట్ అయ్యారని ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ శ్రీకాంత్,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ క్రాంతి మీడియాకు తెలిపారు...

## మహిళల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి పునాది,

సికింద్రాబాద్ రిపోర్టర్





అంతర్జాతీయ మహిళా దినోత్సవం, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ అన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తున్నారని, వారి అభివృద్ధి ద్వారానే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఆర్థిక స్వావలంబన మరియు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అనంతరం ఆశ వర్కర్ ని శాలువాతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ మహిళ సరోజ, మనీ మంజరి, లక్ష్మి, మహిళలు, నాయకులు మాత్మ చారి, మర్రిపల్లి రవి, నవీన్ చారి, బాలాజీ, వినోద్, కిరణ్ కుమార్, పింకీ బాయ్, జియా బాయ్, సద్దాం, అజ్జర్ బాయ, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆడబిడ్డలు ఆత్మీయ సమ్మేళనం

దొంతి నవీన్ మల్కాజ్గిరి రిపోర్టర్





మేడ్చల్ మల్కాజ్గిరి కీసర పరిధిలో ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఫేస్ టూ 25 బ్లాక్ లో ఘనంగా జరుపుకున్న మహిళలు అన్ని రంగాల్లో పురోగతి, స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుంది, మహిళల సాధికారత దిశగా సమాజం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ, మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసిన ప్రెసిడెంట్ మరియు కమిటీ మెంబర్స్ ఈ కార్యక్రమంలో మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## పరిగి డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

భారతీయ వెలుగు పరిగి

టీఎస్ ఆర్టీసీ పరిగి డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళా ఉద్యోగస్తులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కే.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగస్తుల సేవలను ప్రశంసించారు. అనంతరం మహిళా ఉద్యోగస్తులకు గిఫ్ట్‌లు అందజేసి ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మెకానికల్ సూపర్వైజర్ మూర్తి,ఆఫీస్ సూపరింటెండెంట్ కే.విజయ, సోమ్లా, మహిళా ఉద్యోగస్తులు,తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం మార్చి 11, 2026

# ఘనంగా ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..**
**విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి**

**భారతీయ వెలుగు వనపర్తి ( ప్రతినిధి) మర్చి 10:**
వనపర్తి పట్టణం లో 8వ వార్డు శ్రీనివాసపురం లో ప్రాథమిక పాఠశాలలో "విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ" అనే కార్యక్రమంలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ.శాంభవి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం సాధారణంగా ఈ రోజున కొంతమంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారికి పాఠాలు బోధించే అవకాశం ఇచ్చాము,వారు బ్లాక్‌బోర్డ్ వద్ద నిలబడి తమ సహ విద్యార్థులకు పాఠాలను బోధించడం ద్వారా ఉపాధ్యాయుల పాత్రను అనుభవిస్తారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల కష్టం,బాధ్యతలు ఎంత గొప్పవో అర్థమవుతుంది. ఒక తరగతిని సక్రమంగా నిర్వహించడం, అందరికీ అర్థమయ్యేలా బోధించడం ఎంత కష్టమో వారు గ్రహిస్తారు.అలాగే విద్యార్థులలో మాట్లాడే నైపుణ్యం, నాయకత్వ గుణాలు,ఆత్మ విశ్వాసం కూడా పెరుగుతాయి. విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ






అనే కార్యక్రమం విద్యార్థులకు మంచి అనుభవాన్ని ఇస్తుంది.ఇది ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని పెంచడమే కాకుండా విద్యార్థులలో బాధ్యతా భావాన్ని పెంపొందిస్తుంది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంఈఓ గుజ్జుల అఖిలేష్, హెడ్మాస్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించినటువంటి మా ప్రధానోపాధ్యాయురాలికి ఉపాధ్యాయులందరికీ శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నామన్నారు.16 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థుల బోధనను చూసి సంతోషపడ్డారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్య యొక్క గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ప్రతి విద్యార్థి దేశానికి, రాష్ట్రానికి పుట్టి పెరిగిన ప్రాంతానికి అమ్మ నాన్నలకు మంచి పేరు తేవాలన్నారు. చదువులో రాణించాలంటే కృషితో, పట్టుదలగా చదవాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు విద్య గొప్పతనం గురించి చెబుతూ, ఈరోజు పిల్లలు ఉపాధ్యాయులు అయినటువంటి వేళ చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు.రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులుగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, కలెక్టర్లుగా తయారు చేసి నవ సమాజ నిర్మాణానికి వారిని పంపే గురువు బాధ్యత ఒక ఉపాధ్యాయుని పైనే ఉంటుంది అన్నారు. అలాంటి వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రాజేశ్వరి, టి. శ్వేత,విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# అక్రమ మట్టి దందాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు







**అసైన్డ్ భూముల్లో అక్రమంగా మట్టి రవాణా**
**చెరువు కుంటాల్లో మట్టి మొరం తవ్వకాలు**
**చూసి చూడనట్టుగా రెవెన్యూ ఇరిగేషన్ యంత్రాంగం**
**రాజకీయ నాయకుల అండదండలతో నల్ల మట్టి తరలింపు**

**భారతీయ వెలుగు మార్చి 10 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
సదాశివపేట మండలం

మండలంలోని చెరువుకుంటల అసైన్డ్ భూముల్లో నల్ల మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సదాశివపేట పెద్ద చెరువుల్లో కుంటల్లో అసైన్డ్ భూములలో లక్ష్యంగా చేసుకొని మట్టి తవ్వకాలు జోరుగా జరగటం సర్వ సాధారణంగా మారింది గ్రామాలలో అడ్డు అదుపు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి సంక్రాంతి సెలవు రోజుల్లో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమార్కులు రెచ్చిపోతూ పదుల సంఖ్యలో టిప్పర్లు ,,సహాయంతో యెదోచ్ఛగా మొరం మట్టిని తరలిస్తున్నారు చెరువు కుంటలు ప్రభుత్వం భూముల్లో జెసిబి లతో మట్టిని ఇష్ట సారంగా తోడేస్తూ మట్టి మాఫియా

సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా కొందరు రాజకీయ నాయకుల ప్రమేయంతో బడరియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ కొనుగోలు చేసిన భూముల్లో చదును చేసుకోవడం కోసం అమాయక ప్రజల నుంచి చెరువులో అసైన్డ్ భూముల్లో నుండి మట్టిని తరలిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు తెలిపారు చెరువుల నుండి నల్లమటిని ఒక ప్రైవేట్ కంపెనీలో కి అనుమతులు లేకుండా నల్ల మట్టిని రవాణా ఎలా చేస్తారని అంటున్నారు మట్టి ఒక ట్రాక్టర్ 800 నుండి 1000 రూపాయల వరకు టిప్పర్ కు వచ్చేసి 8 వేల నుంచి 10 వేల వరకు తీసుకుంటున్నారని అంటున్నారు. మొరం 7 వందల నుంచి 8 వందల వరకు బడా వ్యాపారులు రెవెన్యూ అధికారుల అండదండలతోనే మట్టిని మొరంను తరలిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మట్టి మాఫియా ఇదే అదునుగా చేసుకొని రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులను కుంటలను అసైన్డ్ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు

# వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచాలి

**ఎంపికైన లబ్ధిదారులకు పరికరాలు వెంటనే పంపిణీ చేయాలి**
**బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్**
**మార్చి 13న హైదరాబాద్‌లో సామూహిక నిరాహార దీక్ష**
**ఈ ధర్నాను జయ ప్రదం చేయాలని ఎన్పిఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి పిలుపు**

**భారతీయ వెలుగు / మార్చ్ 10/ షాద్ నగర్**
వికలాంగుల పెన్షన్‌ను రూ.4016 నుంచి రూ.6000లకు పెంచాలని,ఎంపికైన లబ్ధిదారులకు సహాయ పరికరాలు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ...మార్చి 13న హైదరాబాద్‌లో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ర్ డి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య తెలిపారు.వారి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి ఈ నెల 13న హైదరాబాద్‌లో జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 27 నెలలు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్‌ను రూ.4016 నుంచి రూ.6000లకు పెంచుతామని, చేయూత పెన్షన్‌ను రూ.2016 నుంచి రూ.4000లకు పెంచి 2023 డిసెంబర్ నుంచే అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.2023 అక్టోబర్ నాటికి రాష్ట్రంలో 44,49,767 మందికి పెన్షన్లు అందుతుండగా, 2026 జనవరి నాటికి 42,80,129 మందికి మాత్రమే అందుతున్నాయని తెలిపారు. ఈ 27 నెలల్లో మొత్తం 1,69,638 మంది పెన్షన్లు రద్దు చేయబడినట్లు చెప్పారు. వికలాంగుల పెన్షన్ల విషయంలో కూడా 2023 అక్టోబర్‌లో 5,14,422 మంది లబ్ధిదారులు ఉండగా, 2026 జనవరి నాటికి 4,84,850 మందికి మాత్రమే పెన్షన్ అందుతోందని, అంటే 29,572 మంది వికలాంగుల పెన్షన్లు రద్దు చేయబడినట్లు పేర్కొన్నారు.
చేయూత పెన్షన్ల కోసం ప్రతి నెల రూ.994.50 కోట్లు అవసరమని తెలిపారు.2024–25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ.14,628.91 కోట్లు కేటాయించినప్పటికీ అందులో రూ.10,514.32 కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు పేర్కొన్నారు.కేటాయించిన నిధులను కూడా పూర్తిగా విడుదల చేయకపోవడం ప్రభుత్వం చిత్తశుద్ధి లేమికి నిదర్శనమని విమర్శించారు.2026–27 బడ్జెట్‌లో పెన్షన్ల పెంపుకు అవసరమైన నిధులు కేటాయించాలని, వికలాంగుల సంక్షేమానికి కనీసం 5 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయూత పెన్షన్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తు చేసుకుని 26 నెలలుగా ఎదురు చూస్తున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరు చేయలేదని తెలిపారు.పెన్షన్లు పెంచేందుకు నిధులు లేవని చెప్పే ప్రభుత్వం, ఇతర కార్యక్రమాలకు భారీ మొత్తాలు ప్రకటించడం సరైన విధానం కాదని విమర్శించారు. ప్రజా పాలన అంటే ఎన్నికల ముందు హామీలు ఇచ్చి తరువాత వాటిని అమలు చేయకపోవడమా అని ప్రశ్నించారు.అలాగే 2024–25 ఆర్థిక సంవత్సరంలో సహాయ పరికరాల కోసం 15 వేల మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎంపికైన లబ్ధిదారులకు ఇప్పటికీ పరికరాలు పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వం రూ.50 కోట్లు విడుదల చేశామని ప్రకటించినప్పటికీ లబ్ధిదారులకు పరికరాలు అందకపోవడం విచారకరమన్నారు.పరికరాల కోసం ఎంపికైన వారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు.మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం మార్చి 13న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద వికలాంగులతో సామూహిక నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మార్పుకు నాంది..ప్రగతికి పునాది సావిత్రి బాయి పూలే.

**భారతదేశ మొదటి మహిళ టీచర్ సావిత్రిబాయి పూలే కు నివాళులు**
**ప్రిన్సిపల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నివాళులు.**

**కేశంపేట. మార్చి 10: భారతీయ వెలుగు**
కేశంపేట మండలం కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పూలమాల సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీకాంత్ మాట్లాడుతూ,భారతదేశ చరిత్రలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయులుగా సావిత్రిబాయి పూలే చరిత్ర పుటల్లో నిలిచిపోయిందని పేర్కొన్నారు.మహారాష్ట్ర ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన సావిత్రిబాయి పూలే కు చిన్న వయసులోనే మహాత్మ జ్యోతిరావు పూలే తో బాల్య వివాహం జరిగింది.చదివే ఈ సమాజం యొక్క మార్పుకు,ప్రగతికి మూలమని గ్రహించిన జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలేను చదివించి భారతదేశ చరిత్రలో తొలి




మహిళా టీచర్ గా చేశాడు.ఈ విధంగా ఇద్దరు భార్య భర్తలు ఉపాధ్యాయులు మహారాష్ట్ర ప్రాంతంలో 48 స్కూల్లను స్థాపించి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల చీకటి బతుకుల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించి అక్షరాలు నేర్పించి చదువుల తల్లిగా సావిత్రిబాయి పూలే కీర్తికెక్కింది. సామాజిక విప్లవకారిణిగా, సంఘసంస్కర్తగా, రచయితగా 1875లో సత్యశోధక సమాజాన్ని స్థాపించి మహిళలు అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు.ఈరోజు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘనమైన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీవో క్రాంతి,లెక్చరర్స్ సదానందం గౌడ్, శిరీష,ధృవ కుమార్,శ్రీనివాస్ పాల్గొన్నారు...

# 2వ వార్డులో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

**వార్డ్ కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్**



**భారతీయ వెలుగు పరిగి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మంగళవారం పరిగి మున్సిపల్ 2 వార్డు మల్లేమో ని గూడాలో ఇండ్ల పరిసరా ప్రాంతంలో ఉన్న గడ్డిని వాగు లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను చెట్లను జెసిబి ద్వారా పారిశుధ్య పనులు చేయించిన వార్డ్ కౌన్సిలర్ ఆరిఫ్ పటేల్. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మూడవత్ హనుమంతు (కమల్) వార్డ్ ఆఫీసర్ శ్రీను. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎండి అజ్మీర్, బురాన్, ఖలీల్, మహబూబ్ అలీ,మహమ్మద్, ఇస్మాయిల్,
జహంగీర్ తదితరులు పాల్గొన్నారు .

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**వార్డ్ కౌన్సిలర్ ఎండి ఎజాస్**



**భారతీయ వెలుగు పరిగి**
పరిగి మున్సిపల్ 11 వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో పట్టణ ప్రకృతి వనం పార్క్ స్థలం నిరుపయోగంగా చెట్లు ముళ్ల పొదలు పెరిగి చెత్త పేరుకుపోయిన విషయాన్ని గ్రహించిన స్థానిక కౌన్సిలర్ 11 వార్డు ఎండి ఎజాజ్ వెంటనే మున్సిపల్ అధికారులను సంప్రదించి మున్సిపల్ కార్మికులతో పార్క్ పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్,కమీషనర్ సహకారంతో పార్క్ స్థలాన్ని ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ , గ్రీనరీ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నామని 11 వార్డ్ కౌన్సిలర్ ఎండి ఎజాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ ఫరూక్ హుస్సేన్, యువ నాయకులు అనిల్ పాల్గొన్నారు .

# జాఫర్ పల్లి గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

**భారతీయ వెలుగు పరిగి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామంలో నాలుగో రోజు గ్రామంలో పర్యటించి వివిధ పారిశుద్ధ కార్యక్రమాలు



నిర్వహించిన గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్.ఉప సర్పంచ్ అంజయ్య, వార్డ్ మెంబర్ భారతమ్మ శ్రీనివాస్,సత్తయ్య, గ్రామ పెద్దలు రామయ్య, యువకులు శివకుమార్, రాకేష్ రెడ్డి, శ్రీనివాస్,పరిగి చందు, శ్రీధర్ పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకుందాం.



**సావిత్రి బాయి పూలేకు నివాళి అర్పించిన మహిళా నాయకులు జూలపల్లి అనసూయ.**

**షాద్ నగర్,మార్చి 10: భారతీయ వెలుగు**
ప్రతి మహిళా,విద్యార్థి సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకుందాం అని పిలుపు నిచ్చారు సీనియర్ సామాజిక సేవా కర్త,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్..ఉద్యమ కారిణి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బస్వవేశ్వర్ తో కలిసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,తదితరులు ఉన్నారు...





# అర్ష్‌దీప్ సింగ్‌కు ఐసీసీ ఫైన్..!

టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) భారీ షాక్ ఇచ్చింది. టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా.. ఐసీసీ ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినందుకు గానూ అతడికి జరిమానా విధించింది. అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది. అంతేకాదు అతడి అకౌంట్‌లో ఓ డీమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది.మార్చి 8వ తేదీ, ఆదివారం రోజున అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 11వ ఓవర్‌ను.. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వేశాడు. అప్పుడు క్రీజ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఉన్నాడు. ఇక అర్ష్‌దీప్ సింగ్ వేసిన రెండు బంతులను వరుసగా డారిల్ మిచెల్ సిక్సర్లుగా మలిచాడు. దీంతో అర్ష్‌దీప్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ఆ తరువాత వేసిన మూడవ బంతిని మిచెల్ షాట్ ఆడగా.. బాల్‌ను అర్ష్‌దీప్ ఆపాడు. వెంటనే బాల్‌ను వికెట్ల పైకి విసరకుండా మిచెల్ పైకి విసిరాడు. దీనిపై మిచెల్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏంటి అన్నట్లుగా అర్ష్‌దీప్ సింగ్‌ను ప్రశ్నించాడు. అర్ష్‌దీప్ మాత్రం ఏమీ పట్టించుకోకుండా, కనీసం సారీ చెప్పకుండా తిరిగి తరువాత బంతిని వేసేందుకు వెళ్లిపోయాడు. అయితే.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం డారిల్ మిచెల్ వద్దకు వెళ్లి అతడికి సర్దిచెప్పాడు. అంపైర్ నచ్చజెప్పడంతో ఓవర్ పూర్తి కాగానే మిచెల్‌కు అర్ష్‌దీప్ సింగ్ క్షమాపణ చెప్పాడు. తాను కావాలని బంతిని విసరలేదని, బాల్ స్వింగ్ అయి మిచెల్‌ను తాకిందని, ఇందుకు అతడికి సారీ చెప్పినట్లు మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ సింగ్ చెప్పాడు. అయితే ఐసీసీ ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినందుకు గానూ అర్ష్‌దీప్ సింగ్‌కి జరిమానా విధించింది. అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది. అంతేకాదు అతడి అకౌంట్‌లో ఓ డీమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది.



## ఐపీఎల్ 2026పై యుద్ధ నీడలు..

ప్రపంచ రాజకీయాల్లో జరుగుతున్న యుద్ధ సెగలు ఇప్పుడు క్రికెట్ మైదానాన్ని కూడా తాకాయి. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు భారతీయ క్రీడాభిమానుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా పండుగలా జరుపుకునే ఐపీఎల్ 2026 నిర్వహణపై ఈ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్‌పీజీ సరఫరాలో ఏర్పడిన అంతరాయం కారణంగా ఈ మెగా టోర్నీకి ఆటంకాలు కలిగేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గృహ అవసరాలకే గ్యాస్ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించడంతో, కమర్షియల్ రంగాలపై దాని ప్రభావం తీవ్రంగా పడింది. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ ఈ పరిణామాలపై స్పందించారు. పరిస్థితులు క్షణక్షణానికి మారుతున్నాయని, తాము ప్రతి అడుగును జాగ్రత్తగా గమనిస్తున్నామని ఆయన తెలిపారు. యుద్ధం కారణంగా రోజుకో కొత్త సమస్య పుట్టుకొస్తోందని, ఐపీఎల్ ప్రారంభమయ్యే సమయానికి పరిస్థితుల తీవ్రతను బట్టి తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్?తో పేర్కొన్నారు. మార్చి 28 నుంచి ఐపీఎల్ ప్రారంభం కావాల్సి ఉండగా, ఈ గందరగోళం వల్ల షెడ్యూల్ ప్రకటనలో జాప్యం జరుగుతోంది. యుద్ధం వల్ల చమురు సరఫరా దెబ్బతినడంతో బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లోని హోటళ్లు గ్యాస్ కొరతను ఎదుర్కొంటున్నాయి. హోటల్ యజమానుల సంఘాలు తమ వద్ద కేవలం ఒకటి లేదా రెండు రోజులకు సరిపడా గ్యాస్ మాత్రమే ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొన్ని హోటళ్లు ఇప్పటికే గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు తమ మెనూను కుదించేశాయి. ఐపీఎల్ మ్యాచులు జరిగినప్పుడు వేలాది మంది అభిమానులు, క్రీడాకారులు హోటళ్లలోనే ఉంటారు కాబట్టి, ఈ కొరత టోర్నీ నిర్వహణకు పెద్ద సవాలుగా మారింది. కేవలం గ్యాస్ సరఫరా మాత్రమే కాదు, విమాన ప్రయాణాలపై కూడా ఈ యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. టీ20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత కూడా జింబాబ్వే, వెస్టిండీస్, సౌతాఫ్రికా వంటి జట్లు విమాన మార్గాల్లో అంతరాయం కలగడంతో భారత్ నుంచి వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయాయి. ఐపీఎల్ ప్రారంభమైతే విదేశీ ఆటగాళ్లు భారత్ కు రావడం, దేశంలోని వివిధ నగరాలకు ప్రయాణించడం క్లిష్టంగా మారే అవకాశం ఉంది. మరోవైపు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండటంతో బీసీసీఐపై ఒత్తిడి పెరుగుతోంది. ఇంత గందరగోళం ఉన్నప్పటికీ, ఐపీఎల్ ఫ్రాంచైజీలు మాత్రం తమ పనిలో తాము ఉన్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ , రాజస్థాన్ రాయల్స్ ఇప్పటికే ట్రైనింగ్ క్యాంప్స్ మొదలుపెట్టగా, పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లు ధర్మశాలలో ప్రాక్టీస్ చేస్తున్నారు. టోర్నీ నిర్ణీత సమయానికే ప్రారంభం కావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితులు, ఇంధన కొరత ఐపీఎల్ 2026 భవితవ్యాన్ని తేల్చాల్సి ఉంది.



## టీమ్‌ఇండియాకు బీసీసీఐ భారీ నజరానా

టీ20 ప్రపంచకప్‌లో విశ్వవిజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) భారీ నగదు బహుమతిని ప్రకటించింది. 2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌ను విజయవంతంగా కైవసం చేసుకున్న టీమ్?ఇండియాకు మొత్తం రూ.131 కోట్ల నజరానా ఇవ్వనున్నట్లు బీసీసీఐ మంగళవారం వెల్లడించింది. ఈ మొత్తాన్ని జట్టులోని ఆటగాళ్లు, కోచింగ్ స్టాఫ్, ఇతర సపోర్ట్ సిబ్బందికి పంచనున్నారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ అద్భుత విజయం సాధించింది. కీలక మ్యాచ్‌లో భారత జట్టు సమష్టి ప్రదర్శనతో 96 పరుగుల భారీ తేడాతో కివీస్‌ను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో భారత్ వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడమే కాకుండా టోర్నీ చరిత్రలోనే అరుదైన రికార్డును కూడా నెలకొల్పింది. ఈ విజయం ద్వారా టీమ్?ఇండియా టీ20 ప్రపంచకప్‌ను మొత్తం మూడు సార్లు గెలిచిన తొలి జట్టుగా నిలిచింది. గతంలో 2007లో తొలి టీ20 ప్రపంచకప్‌ను గెలిచిన భారత్, తర్వాత మళ్లీ 2024లో టైటిల్ సాధించింది. ఇప్పుడు 2026లో మరోసారి విజేతగా నిలిచి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. జట్టు అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా బీసీసీఐ ఈ భారీ నగదు బహుమతిని ప్రకటించింది. రూ.131 కోట్ల మొత్తం నగదును ప్రధానంగా 15 మంది ఆటగాళ్లకు ఇవ్వనున్నారు. అదనంగా ప్రధాన కోచ్, సహాయక కోచ్‌లు, ఫిజియో, ట్రైనర్లు, ఇతర సపోర్ట్ స్టాఫ్‌కు కూడా వారి హోదా ఆధారంగా వాటాలను కేటాయించనున్నారు. టీమ్?ఇండియా ఈ విజయంతో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల ప్రశంసలు అందుకుంది. టోర్నమెంట్ మొత్తం భారత జట్టు స్థిరమైన ప్రదర్శనతో ముందుకు సాగింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమతూకంగా రాణిస్తూ ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం చాటింది. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి న్యూజిలాండ్‌ను పూర్తిగా కట్టడి చేశారు. టీమ్?ఇండియాకు బీసీసీఐ భారీ బహుమతి ప్రకటించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా కీలక విజయాల తర్వాత జట్టుకు నగదు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ వస్తోంది. 2007లో జరిగిన తొలి ఐసీసీ టీ20 ప్రపంచకప్‌ను భారత్ గెలిచినప్పుడు బీసీసీఐ మొత్తం రూ.12 కోట్ల నగదు బహుమతిని ప్రకటించింది. ఆ సమయంలో ఇది భారీ మొత్తంగా అంతా భావించారు. అయితే క్రికెట్ ప్రాచుర్యం పెరగడంతో పాటు బీసీసీఐ ఆర్థికంగా మరింత బలపడటంతో బహుమతి మొత్తాలు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ముఖ్యంగా 2024 టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత బీసీసీఐ రూ.125 కోట్ల భారీ నజరానాను ప్రకటించింది. అప్పట్లో రోహిత్ శర్మ నాయకత్వంలోని జట్టు ఆ టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పుడు 2026లో టీమ్?ఇండియా మరోసారి టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడంతో బీసీసీఐ ఆ మొత్తాన్ని మరింత పెంచింది. గతంలో ప్రకటించిన రూ.125 కోట్ల కంటే ఈసారి రూ.6 కోట్లు ఎక్కువగా ప్రకటించి మొత్తం రూ.131 కోట్ల బహుమతిని అందించనుంది. ఈ నిర్ణయం భారత జట్టు కష్టానికి, ప్రతిభకు గుర్తింపుగా భావిస్తున్నారు. అంతర్జాతీయ వేదికపై భారత క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లినందుకు ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. టీ20 ప్రపంచకప్‌లో మరోసారి టైటిల్ సాధించడం ద్వారా భారత జట్టు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. వరుసగా రెండుసార్లు విజేతగా నిలవడం, మొత్తం మూడు టైటిళ్లు గెలుచుకోవడం ద్వారా టీమ్?ఇండియా ప్రపంచ క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటిగా నిలిచింది.

### ప్రమాదంలో కోచ్ దిలీప్ భవితవ్యం?



టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు తిరుగులేని విజయాన్ని సాధించి ముచ్చటగా మూడోసారి విశ్వవిజేతగా నిలిచింది. ఈ చారిత్రాత్మక విజయం తర్వాత ఆటగాళ్లపై కాసుల వర్షం కురుస్తోంది. అజేయంగా టోర్నీని ముగించిన సూర్యకుమార్ యాదవ్ సేనకు బీసీసీఐ ఇప్పటికే రూ.131 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. అయితే, ఒకవైపు ఈ సంబరాలు జరుగుతుండగానే.. మరోవైపు జట్టులోని ఒక కీలక వ్యక్తి భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఆయనే టీమిండియా ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్.భారత జట్టు ప్రపంచకప్ గెలిచినప్పటికీ, టోర్నీ పొడవునా టీమిండియా ఫీల్డింగ్ తీరు విమర్శలకు గురైంది. ఈ టోర్నీలో అత్యధిక క్యాచ్‌లు చేజార్చిన జట్టుగా భారత్ నిలవడం ఆందోళన కలిగిస్తోంది. ఫైనల్‌లో కూడా ఫీల్డింగ్ తప్పిదాలు స్పష్టంగా కనిపించాయి. 2021 నుంచి జట్టుతో ఉన్న టి. దిలీప్ కాంట్రాక్ట్ జూన్ 2026తో ముగియనుంది. ఈ నేపథ్యంలో, అతనిని కొనసాగిస్తారా లేక కొత్త ముఖాన్ని వెతుక్కుంటారా అన్నది ఇప్పుడు బీసీసీఐ ముందున్న పెద్ద ప్రశ్న. వాస్తవానికి, టి.దిలీప్ ప్రస్థానం ఎన్నో మలుపులతో సాగింది. రాహుల్ ద్రవిడ్ హయాంలో ఎంట్రీ ఇచ్చిన ఆయన, 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత తప్పుకోవాల్సి ఉంది. అయితే అప్పుడు ఆయన పదవీకాలాన్ని మార్చి 2025 వరకు పొడిగించారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఫీల్డింగ్ వైఫల్యాల వల్ల మధ్యలోనే ఆయనను తొలగించినప్పటికీ, కెప్టెన్ రోహిత్ శర్మ జోక్యం చేసుకుని గౌతమ్ గంభీర్, బోర్డుని రిక్వెస్ట్ చేయడంతో దిలీప్‌కు మరో ఏడాది ఎక్స్‌టెన్షన్ లభించింది. ఇంగ్లాండ్ పర్యటన నుంచి ఆయన మళ్లీ బాధ్యతలు చేపట్టారు. కానీ ఇప్పుడు వరల్డ్ కప్ ముగియడం, ఫీల్డింగ్ ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో బోర్డు పునరాలోచనలో పడింది.గతంలోనే టి.దిలీప్‌కు ప్రత్యామ్నాయంగా విదేశీ ఫీల్డింగ్ కోచ్ కోసం బీసీసీఐ వేట సాగించింది. కానీ సరైన అభ్యర్థి దొరకకపోవడంతో మళ్లీ దిలీప్‌కే అవకాశం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన దిలీప్, 2007 నుంచి 2019 వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో, ఆపై ఎన్ సీఏలో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో ఇతర జట్లతో పోటీ పడాలంటే మరింత అధునాతన ఫీల్డింగ్ మెళకువలు అవసరమని బోర్డు భావిస్తోంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం కూడా కొత్త కోచ్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానించడం చూస్తుంటే, టీమిండియా ప్రధాన జట్టులోకి కూడా కొత్త ఫీల్డింగ్ కోచ్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131